

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :183 | సోమవారం అక్టోబర్ 26, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

మన్‌కీ బాత్ ఓ పవిత్ర యాత్ర:

12 ఏళ్లుగా కొనసాగుతున్న మన్‌కీబాత్.
ప్రజల సేవా దృక్పథాన్ని కొనియాడిన మోదీ.
పంజాబ్‌లో సేంద్రియ, సంప్రదాయ సాగుకు ప్రోత్సాహం.
వర్షపునీటి సంరక్షణతో పునరుజ్జీవం పొందిన హెవల్ నది.



పన్నెండేళ్ల క్రితం విజయదశమి నాడు మొదలుపెట్టిన 'మన్‌కీబాత్' ప్రజల సహకారంతో అప్రతిహతంగా కొనసాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. 139వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో ఆయన ప్రసంగించారు. పంజాబ్ సంప్రదాయ వ్యవసాయం, ఉత్తరాఖండ్ మహిళల సాధికారత వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.మన్‌కీబాత్ ప్రారంభం నాటి విషయాలను ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. "12 ఏళ్ల క్రితం విజయదశమి నాడు మొదలైన ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. ప్రజలు ఈ ప్రయాణంలో భాగస్వాములు, మార్గదర్శులుగా మారారు. ప్రజల కఠిన శ్రమ, ధైర్యం, అంకితభావం, సేవా దృక్పథాన్ని కొనియాడేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశం. తీర్థయాత్రలు ఎలానో.. నాకు మన్‌కీ బాత్ అలానే ఉంటుంది. పంజాబ్‌లో చేపట్టిన ఖేతీ విరాసత్ మిషన్ స్ఫూర్తిమంతంగా ఉంది. ఆర్గానిక్, సంప్రదాయ సాగుకు పునరుజ్జీవం కల్పించేందుకు ఇది పనిచేస్తోంది. పంజాబ్ మాల్వా ప్రాంతంలో పత్తి సాగును ఈ బృందం ప్రోత్సహిస్తోంది. ఇక ఉత్తరాఖండ్ గఢ్‌వాల్ ప్రాంతంలో ప్రజలు హెవల్ నదికి ఊపిర్లూదారు. కొన్నాళ్ల క్రితం వరకు ఇందులో నీటి మట్టం గణనీయంగా తగ్గిపోయింది. దీంతో స్థానిక యంత్రాంగం, గ్రామస్థులు వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు చర్యలు తీసుకొన్నారు. భారీ సంఖ్యలో మొక్కలను నాటారు. ఈ చర్యల ఫలితంగా నేడు నది తిరిగి కళకళలాడుతోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఓటు మీదే..

పోరాటం కూడా మీదే:

ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు

- నవంబర్ 1న దిల్లీలో కాంగ్రెస్ ర్యాలీ.
- ర్యాలీకి ప్రచారం చేస్తున్న భాజపాపై రాహుల్ వ్యంగ్యం.
- ఓటర్ల పేర్ల తొలగింపుపై రాహుల్ ఆరోపణలు.
- నిరసనలో పాల్గొనాలని ప్రజలకు పిలుపు.



ఆరు నెలల్లో 23 మరణశిక్షలు..! జడ్జి బదిలీ

ఆరు నెలల వ్యవధిలోనే పలు కేసుల్లో 23 మందికి మరణశిక్ష విధిస్తూ ఓ న్యాయమూర్తి ఇచ్చిన తీర్పులు ఇటీవల చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. తాజాగా ఆ న్యాయమూర్తిని అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు ముజఫర్‌నగర్‌లోని ఫ్యామిలీ కోర్టుకు బదిలీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఫాస్ట్-ట్రాక్ కోర్టులో ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీకాలంలో హై ప్రొఫైల్ తీర్పులు వెలువడడం, తన కోర్టులో పెండింగులో ఉన్న కేసుల ఉపసంహరణలపై ప్రశ్నలు లేవనెత్తిన సమయంలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.



తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొందాం



- అర్నబ్ తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్ష.
- ఈ నెల 28న బాపట్ల--విశాఖ మధ్య తీరం దాటే అవకాశం.
- ప్రమాదకర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం.

తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై కీలక భేటీ..

ముంబైకి సీఎం రేవంత్ రెడ్డి



తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై చర్చించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరనున్నారు. ఆదివారం రాత్రి 7 గంటలకు హైదరాబాద్ నుంచి ముంబైకి వెళ్లనున్న సీఎం.. అక్కడే రాత్రి బస చేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశం కానుంది. ఈ భేటీలో ప్రధానంగా తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించనున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.



అర్నబ్ తుపాను..

ఏపీలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

విశాఖపట్నం: బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం సోమవారం తూర్పు, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశముందని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ మూర్తి తెలిపారు.

రెండో పంట వేయొద్దు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో కరవు పరిస్థితులను గుర్తించి.. రెండో పంట సాగు చేయొద్దని రైతులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎల్‌నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ కొనడానికి కూడా దొరకడం లేదని అన్నారు. రాష్ట్రంలో నెలకున్న కరవు పరిస్థితులపై సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్ష పార్టీల నుంచి సూచనలు తీసుకుంటామని చెప్పారు. పేదలకు మంచి చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గదని పేర్కొన్నారు.

ఆదివారం ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.38 కోట్లతో చేపట్టిన రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేయని కార్యక్రమాలు ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తుంటే తమపై విషం కక్కుతున్నారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటు పడనీయలేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా.. పేదలకు అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. మొదటి పంట సాగు చేసిన రైతులకు అన్ని రకాలుగా సహకరించామని గుర్తు చేశారు. తెలంగాణలో కేంద్రంలో అధికారంలో ఉన్న వారి పార్టీ లేదని చిన్న చూపు చూడొద్దని రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలకు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణా రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే తీసుకురావాలని వారికి సూచించారు. ప్రభుత్వానికి సూచనలు చేయాలని రైతులను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తుపాను ముప్పు..

రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి

- అర్నబ్ తుపానుపై అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశం.
- కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం.
- బుధవారం బాపట్ల--విశాఖ మధ్య తుపాను తీరం దాటే సూచనలు.
- గంటకు 115--125 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం.
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, బీచ్‌లలోకి పర్యాటకులను అనుమతించవద్దని సూచన.



కన్నడిగులకు ఐటీ ఉద్యోగాలివ్వకపోతే కఠిన చర్యలు తప్పవు: డీకే శివకుమార్



భారత బలగాలకు అందని లక్ష్యం లేదు: ఐఏఎఫ్ చీఫ్



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 26, 2026

సంపాదకీయం

నిరసనలన్నీ ముస్లింల ఖాతాలోనే..!



ప్రపంచ దేశాల్లో ఇప్పుడొక ఒక విచిత్రమైన సంప్రదాయం కొనసాగుతోంది. తినడానికి తిండి దొరక్కపోయినా, ఉద్యోగాలు లేకపోయినా, మంచిచదువు అందకపోయినా, వైద్యం దొరక్కపోయినా ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక పాలకులు ఆ నిందను ముస్లింల మెడకు చుడుతున్నారు. ఫ్రాన్స్, గ్రీస్, ఇటలీ తదితర యూరోపియన్ దేశాలలో యువతరం పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నది. ఈ అసంతృప్తికి పరిష్కారం చూడమని సలహా ఇవ్వాల్సిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'పారిస్ అతి త్వరలో ముస్లింల నగరంగా మారబోతోంది!' అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యూయేల్ మేక్రాన్‌ను హెచ్చరించాడు.

భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసన ప్రదర్శనకు కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు ఇచ్చినపుడు దాన్ని ఆపడానికి మోదీ సర్కార్ జెన్‌జీపై ఉక్కుపాదం మోపింది. ఏకంగా 30 వేల మందికి పైగా సాయుధ బలగాల్ని మోహరించింది, నిషేధాజ్ఞలు పెట్టింది, మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది. 45 మెట్రో స్టేషన్లను మూసివేసి, ఢిల్లీకి వచ్చే దాదాపు 250 రైళ్లను రద్దు చేసింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా అన్న ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర ఒక గొప్ప సమాధానం ఉంది. అది అప్పుడప్పుడు నోటితో చెపుతుంది, కుదరనప్పుడు సోషల్ మీడియా వాడుతుంది. 'సాధారణంగా ఈ రైళ్లలో ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన ప్రయాణికుల రిజర్వేషన్లు 10 నుంచి 15శాతం మాత్రమే ఉంటాయట. కానీ అక్టోబర్ 9, 10 తేదీల్లో ఆ సంఖ్య 40 నుంచి 60 శాతానికి పెరిగిపోయిందట! ఎవరీ నిర్దిష్టవర్గం? ముస్లింలు అని చెప్పకనే చెప్పారు. ప్రభుత్వం నిందలు వేస్తుంది. ఆధారాలు చూపదు.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి మన రాజ్యాంగ ఆదర్శాలు. ఈ మహోన్నత భావాల పుట్టినిల్లు 1789 నాటి ఫ్రెంచ్ విప్లవం. ఇప్పుడు ఆ పుట్టినింటిలోనే ఈ ఆదర్శాలకు ముప్పు వచ్చింది. ప్రస్తుత ఫ్రాన్స్ పరిస్థితి విక్టర్ హ్యూగో 1862లో రాసిన 'లే మిజరబుల్స్' ఫ్రెంచ్ నవలకు పోలి ఉంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ నవల అనేకభాషల్లో అనువాదమయింది. తెలుగులో రెండుసార్లు బీదలపాట్లు పేరుతో సిని మాగా వచ్చింది. పిల్లల ఆకలిని చూడలేక రొట్టెను దొంగిలించి జైలు పాలవుతాడు ప్రధానపాత్ర జీన్ వాల్జీన్. పిల్లల్ని చూడాలని జైలునుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడంతో శిక్షను 19 ఏళ్లకు పెంచుతారు.

ఇటీవల ప్రపంచ దేశాలన్నింటిలోనూ సంపద పంపకాల్లో ఒక సాధారణ నియమం కనిపిస్తున్నది. దేశ సంపదలో అత్యధికం కొద్ది కుటుంబాల చేతుల్లో కేంద్రీకృతమవుతోంది. అతి తక్కువ సంపదను అత్యధిక కుటుంబాలు పంచుకోవాల్సి వస్తున్నది. ఫ్రాన్స్‌లో ప్రభుత్వ విద్యాసంస్థల్ని మూసేస్తున్నారు, క్లాస్ రూములు కిక్కిరిసిపోతున్నాయి. టీచర్లు లేరు. జీతాలు ఇంటి అద్దె చెల్లించడానికి కూడ సరిపోవడం లేదు. ఇంట్లో ఒక్కరికి ఆరోగ్య సమస్య వచ్చినా కుటుంబం రోడ్డున పడాల్సి వస్తోంది. ఈ దయనీయ పరిస్థితుల మీద పత్రికలు పుంఖాను పుంఖలుగా కథనాలు ప్రచురించాయి. సెప్టెంబర్‌లో అసహనం బద్దలయింది, అక్టోబర్‌లో తార స్థాయికి చేరుకుంది.

సీజేపీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాల జ్యుడిషియల్ కస్టడీ కేసు విచారణకు వచ్చినపుడు ఢిల్లీ హైకోర్టు బెంచి మీరిద్దరూ జెన్--జీ కాదుకదా? అని ఒక ఆసక్తికర వ్యాఖ్య చేసింది. 1997--2012 మధ్య కాలంలో పుట్టిన వారిని జెన్--జీ అంటారు. వాళ్ళిద్దరూ అంతకన్నా ముందు పుట్టారని హైకోర్టు బెంచి గుర్తు చేసింది. ఫ్రాన్స్‌లో నిరసన ప్రదర్శనలకు నాయకత్వం వహిస్తున్న ర్యాధ్ రానీ 2007లో పుట్టాడు. అచ్చమైన జెన్--జీ. ముక్కుపచ్చలారని ఈ 19 యేళ్ళ కుర్రాడు హైస్కూలు విద్యార్థి యూనియన్ యాక్టివిస్టు. ఇప్పుడు ఇదొక ట్రెండ్. పటిష్ఠమైన నిర్మాణాలున్న వ్యక్తులు, సంస్థలు చేయలేని అద్భుతాలను 'కుర్రకుంకలు' చేసేస్తున్నారు. వీళ్లు ఎంతకాలం నిలబడతారూ వంటి ప్రశ్నలు సహజంగానే ముందుకు వస్తాయి. సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కేమీద మన దగ్గర కూడ అప్పుడే గుసగుసలు మొదలయ్యాయి. నిజానికి అతను చేయాల్సిన పనిని ఈ పాటికే చేశాడు. సింహాసనాన్ని వణికించాడు, ఆ సింహాసనం మీద ప్రజల్లో భయాన్ని పోగొట్టేశాడు. సీజేపీ నిలదొక్కుకుంటుందా? ఎవరితో జత కడుతుంది? వగైరాలన్నీ జరగవచ్చు, జరక్కపోనూవచ్చు. అయినప్పటికీ అభిజిత్ ఈ పాటికే చేసిన పని చరిత్రలో నిలిచిపోతుంది.

ఫ్రాన్స్ నిరసన ప్రదర్శనల్లో మనకు టోపీవాలాలు, బుర్ఖా మహిళలు కనిపించరు. కానీ, ట్రంప్ వంటివాళ్ళు వాళ్లందర్నీ ముస్లింల ఖాతాలో వేస్తున్నారు. కొత్త పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా సాగిన షాహీన్ బాగ్ ఉద్యమం అచ్చంగా ముస్లిం మహిళలు నడిపిన కార్యక్రమం. ఈ జంతర్ మంతర్ ఉద్యమం అలా కాదు. నిరసనల్లో చాలా అరుదుగా మాత్రమే ముస్లింలు కనిపిస్తారు. అయినప్పటికీ ముస్లింలే దాన్ని నిర్వహిస్తున్నారని ప్రభుత్వవర్గాలు ప్రచారం చేస్తున్నాయి.

పోలీసులకు ఒక అపద్ధర్మ నియమం ఉంటుంది. '=శీబఅన బజూ్ష్ట్రవ బంఝుశ్రీ ంబం-జూవష్ఠం.' 'ఎప్పుడూ అనుమానించేవాళ్లనే మళ్లీ పట్టుకోండి!' ఏదైనా ఒక పెద్ద సంఘటన జరగ్గానే వాళ్ళు హడావిడిగా కొందరిని అరెస్టు చేసి, అప్రమత్తంగా ఉన్నామనే సంకేతాన్ని ఇస్తుంటారు. 2007 మే నెలలో హైదరాబాద్ మక్కా మసీదులో పేలుడు జరిగినపుడు పాతబస్తీలో అనేకమంది ముస్లింలను జైళ్లకు పంపించారు. మీడియా చెలరేగిపోయింది. కొంతకాలం తరువాత ఆ సంఘటన వెనుక అభినవ భారత్ అనే సంస్థ పేరు బయటికి వచ్చింది. స్వామీ ఆసీమానంద తదితరుల్ని అరెస్టు చేసి ముస్లింలను విడుదల చేశారు. 2020 మార్చి నాటి సంచలన నిజాముద్దీన్ మర్కజ్--కరోనా సూపర్ స్ప్రెడర్ కేసు కూడ ఇలాంటిదే. మర్కజ్‌లో ముస్లింలు కరోనాను 'సోకించుకుని' దాన్ని దేశమంతా వ్యాపింపచేయాలని కుట్ర చేశారనేది ఆరోపణ. ఈ మాత్రం ఉప్పు అందగానే 'ఒళ్ళో మీడియా' (గోదీ మీడియాకు తెలుగు) చెలరేగిపోయింది. ఆ సందర్భంగా మర్కజ్‌లో వున్న 70 మందిని అరెస్టు చేశారు. విచిత్రం ఏమంటే వైద్య పరీక్షల్లో వారిలో ఒక్కరికీ కరోనా పాజిటివ్ రాలేదు. ఢిల్లీ హైకోర్టు, అలహాబాద్ హైకోర్టు ఈ కేసుల్ని నిరాధారంగా తేల్చి కొట్టిపడేశాయి. ఈ లోపు ముస్లిం ఫోబియా తెగ ప్రచారం అయిపోయింది.

దేశ సంపద పెరిగినంత మాత్రాన ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని అనుకోవడానికి వీల్లేదు. కార్పొరేట్ లాభాలు పెరగవచ్చు, స్టాక్ మార్కెట్లు ఎగబాకవచ్చు. కానీ ఆ సంపదలో సామాన్యులకు ఎంత వాటా దక్కుతోంది? అనేది ప్రశ్న. ద్రవ్యోల్బణం అంటే కేవలం మార్కెట్లో ధరలు పెరగడం కాదు. ఆదాయాలు, ఖర్చుల మధ్య సంబంధం కూడా ముఖ్యం. ధరలు పెరుగుతున్నప్పుడు ఆదాయం పెరగకపోతే, ప్రజల వాస్తవ కొనుగోలు శక్తి పడిపోతుంది.

ఫ్రాన్స్ ఆందోళనకారులు మూడే ప్రశ్నలు అడుగుతున్నారు. ఒక టీచర్ జీతంతో కుటుంబ ఖర్చులు తీరుతున్నాయా? ఒక విద్యార్థి భవిష్యత్తుకు సమాన అవకాశాలు ఉన్నాయా? ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానం దొరికేవరకు ర్యాద్ రానీ కాకపోతే మరొకరు జనాన్ని రోడ్ల మీదికి తీసుకుని వస్తారు. ఇది చర్యకు ప్రతిచర్య. చర్యను ఖండించని వారు ప్రతిచర్యను ఖండించడం సబబు కాదు.

ట్రంప్ మేక్రాన్‌ను హెచ్చరించాడు గానీ అతని భయాలు అతనికి ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా జీడీపీ 32 ట్రిలియన్ డాలర్లు. జాతీయ రుణం 41 ట్రిలియన్ డాలర్లు. డెట్ టు జీడీపీ రేషియో 127 శాతం. అంటే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని అర్థం. ఫ్రాన్స్, గ్రీస్, ఇటలీ నిరసనలు త్వరలో అమెరికాలోనూ చెలరేగే అవకాశం ఉండటంతో ముందుగానే ట్రంప్ బ్లేమ్ గేమ్ మొదలెట్టారు. ఇప్పటికే ఆయన న్యూయార్క్ ముస్లింల నగరంగా మారిపోయిందని అంటున్నారు. రేపు అమెరికా ముస్లింల దేశంగా మారిపోయిందని అంటారు. ఆ రోజులు ఎంతో దూరంలో లేవు.

ఎడిటర్ చైతన్య

తుపాను ముప్పు..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత ఆదేశించారు. రానున్న ఐదు రోజులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా.. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల-విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని.. ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని చెప్పారు.

ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బీచ్‌లలోకి పర్యాటకులను అనుమతించవద్దన్నారు. భారీ అలలు ఎగసిపడే ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వ్యాప్తి చేయవద్దని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ జారీ చేసే అధికారిక హెచ్చరికలను పాటించాలని మంత్రి అనిత కోరారు.

అర్నబ్ తుపాను..

ఏపీలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం సోమవారం తూర్పు, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశముందని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ మూర్తి తెలిపారు. ఈనెల 27న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా, 28 ఉదయానికి అతి తీవ్ర తుపానుగా రూపాంతరం చెంది అదే రోజు మధ్యాహ్నానికి బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశముందని అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 140 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందన్నారు. ఈ తుపానుకు బంగ్లాదేశ్ సూచించిన 'అర్నబ్' (జఎఎశ్రీశీఅవ¬ూతీఱుఎ) పేరు పెట్టిన విషయం తెలిసిందే.

తుపాను దృష్ట్యా ఈ నెల 27న ఏపీలోని కాకినాడ, కోనసీమ, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, గుంటూరు, ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చారు. కడప, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, అనంతపురం జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. 28వ తేదీన కూడా పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

కన్నడిగులకు ఐటీ ఉద్యోగాలివ్వకపోతే కఠిన చర్యలు తప్పవు: డీకే శివకుమార్

మొదటిపేజీ తరువాయి

బెంగళూరు: కర్ణాటకలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేటు సంస్థలు ముఖ్యంగా ఐటీ కంపెనీల యాజమాన్యాలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నియామక ప్రక్రియలో కన్నడిగులను ఉద్దేశపూర్వకంగా పక్కన పెడుతున్నట్లు తేలితే ఆయా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికుల హక్కులు, గౌరవం, ఉద్యోగ అవకాశాలను నిర్లక్ష్యం చేయడాన్ని ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని ఆయన అన్నారు. బెంగళూరులోని ఐటీ కంపెనీల్లో కన్నడిగులకు ఉద్యోగాలు నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని, వీటిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.కన్నడ ప్రజల హక్కులు, గౌరవానికి ఇబ్బంది కలిగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అనుమతించబోదన్నారు. కన్నడిగుల ప్రతిభ, నైపుణ్యాలు, సామర్థ్యాలను చూసి రాష్ట్రం గర్విస్తోందన్నారు. ఏదైనా ప్రైవేటు సంస్థ వారిని ఉద్దేశ పూర్వకంగా పక్కన పెడితే.. కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కన్నడిగులకు ఉద్యోగాల అంశంపై సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ఇటీవల వైరల్ అయ్యాయి. తాజాగా రెజ్యూమ్‌లో భాష స్థానంలో కన్నడ అని ప్రస్తావించినందుకు తన దరఖాస్తును తిరస్కరించారని చెబుతూ ఓ మహిళ సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేశారు. ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కూడా ట్యాగ్ చేశారు. ఇదే తరహా ఫిర్యాదులు ఇటీవల ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే సీఎం తీవ్ర స్థాయిలో స్పందించారు.

భారత బలగాలకు అందని లక్ష్యం లేదు: ఐఏఎఫ్ చీఫ్

మొదటిపేజీ తరువాయి



భారత బలగాలకు అందని లక్ష్యమంటూ ఏదీ లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పేర్కొన్నారు. గతేడాది పాక్‌లోని ఉగ్రస్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన కచ్చితమైన దాడులు ఈ విషయాన్ని నిరూపించాయన్నారు. ఆ సమయంలో వాయుసేన వ్యూహాత్మకంగా ముందడుగు వేసి, ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ కొట్టిందని పేర్కొన్నారు. ప్రస్తుతం సైన్యం వద్ద ఉన్న అణ్వాయుధాలు, కచ్చితత్వంతో ఛేదించగల అధునాతన క్షిపణి వ్యవస్థలు శత్రువుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయన్నారు. ఆ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాల శక్తిని ప్రపంచ దేశాలు చూశాయని పునరుద్ఘాటించారు. స్వదేశీ ఉత్పత్తుల తయారీ.. రక్షణ రంగం ఆధునికీకరణకే కాకుండా దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి సైతం బాటలు వేస్తోందన్నారు. అక్టోబరు 31న పదవీ విరమణ చేయనున్న ఏపీ సింగ్.. పీటీఐతో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రపంచ దేశాల్లో అస్థిరత కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. దేశ భద్రతను సుస్థిరం చేసేందుకు ఇండో పసిఫిక్ ప్రాంతంలో మన శక్తి సామర్థ్యాల ప్రదర్శన ఎంతో ముఖ్యమని ఐఏఎఫ్ చీఫ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'జాతీయ ప్రయోజనాలను పరిరక్షించేందుకు, ఇండో-పసిఫిక్‌లో నెలకొన్న పరిస్థితిని వైమానిక దళం నిశితంగా పర్యవేక్షిస్తోంది. దేశ భద్రతను కాపాడటానికి ఐఏఎఫ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మరింత సంక్లిష్టమైన విన్యాసాలు, కార్యాచరణల ద్వారా మిత్రదేశాల వైమానిక దళాలతో పరస్పర సహకారాన్ని బలోపేతం చేస్తున్నాం. ఇండో-పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగించడానికి అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లతో కూడిన క్వాడ్ సభ్య దేశాలతో కలిసి భారత్ పనిచేస్తోంది. ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్‌లకు ఇటీవల ఐఏఎఫ్ పంపిన దళాలు సుదూర కార్యకలాపాలు, సముద్ర వైమానిక కార్యకలాపాలలో విలువైన అనుభవాన్ని అందించాయి' అని ఏపీ సింగ్ పేర్కొన్నారు.

భారత్, అమెరికా సహా ఇతర దేశాలు స్వేచ్ఛాయుత, శాంతియుత ఇండో-పసిఫిక్ కోసం ఒత్తిడి చేస్తున్నప్పటికీ.. వనరులు సమృద్ధిగా ఉన్న ఈ ప్రాంతంలో చైనా తన సైనిక బలాన్ని పెంచుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాయు సేనాధిపతి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ఓటు మీదే..

పోరాటం కూడా మీదే:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలనే డిమాండుతో ఇండియా కూటమి నవంబరు 1న రామ్‌లీలా మైదానం వరకు ర్యాలీ (జశీఅస్త్రతీవంం ఝశ్రీశ్రీఎ) చేపట్టనున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించింది. ఈ ర్యాలీకి ప్రతిపక్ష నేతలకంటే ఎక్కువ భాజపా (దీజీూ), దాని మిత్రపక్షాల నాయకులే ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇంత ఉత్సాహంతో పెద్ద ఎత్తులో పబ్లిసిటీ చేస్తున్నందుకు, ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే 7 రోజులు కూడా ఇదే ఉత్సాహాన్ని, అంకితభావాన్ని కొనసాగించాలని కోరారు. అదే సమయంలో ఈ నిరసనలో పాల్గొనాలని విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, వ్యాపారులకు పిలుపునిచ్చారు.'దేశ ప్రజల ఓట్లను దొంగిలిస్తున్నారు, ఈ అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోము. మౌనంగా ఉండబోము. ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించి, నియమ నిబంధనలను ఉల్లంఘించారు. ప్రశ్నలు అడిగిన వారిపై లాఠీలు ప్రయోగించారు. వాటన్నిటికీ ఇప్పుడు దేశం ప్రతిస్పందిస్తోంది. అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ముందుకు రండి. ఎందుకంటే ఓటు మీదే..పోరాటం కూడా మీదే' అని రాహుల్ సోషల్ మీడియా పోస్టులో ప్రజలకు పిలుపునిచ్చారు.

ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా నిర్వహించనున్న ర్యాలీలో అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు పాల్గొనాలని పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 30నుంచి నవంబర్ 1వరకు (మూడు రోజులు) దిల్లీలోనే ఉండాలని పార్టీ ఎంపీలకు సూచించారు. నవంబర్ 1న దేశరాజధానిలో నిర్వహించనున్న ర్యాలీలో దాదాపు 10లక్షల మంది పాల్గొనే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎటువంటి అల్లర్లు చోటుచేసుకోకుండా ఉండేందుకు కేంద్రం దిల్లీలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. దేశ రాజధానిలో శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిల్లీ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు

ఆరు నెలల్లో 23 మరణశిక్షలు..! జడ్జి బదిలీ

మొదటిపేజీ తరువాయి

ముజఫర్‌నగర్ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా ఉన్న రవి కుమార్ దివాకర్.. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య కాలంలో 11 కేసులకు సంబంధించి 23 మందికి మరణశిక్ష విధించి సంచలనం సృష్టించారు. బరేలీలో పనిచేసిన సమయంలోనూ 13 మరణశిక్షలు విధిస్తూ తీర్పు వెలువరించారు. అయితే, హత్య, తీవ్ర నేరాలకు సంబంధించి విచారణ ప్రక్రియలో ఉన్న 97 కేసులను (ఓ న్యాయమూర్తి ఆదేశాల మేరకు) తన కోర్టు నుంచి ఉపసంహరించుకోవడాన్ని జడ్జీ దివాకర్ తప్పుపట్టారు. పదేళ్లనాటి కేసులో ఓ నిందితుడిని నిర్దోషిగా ప్రకటించిన ఆయన.. విచారణలు ప్రారంభమైన కేసులను, చట్ట ప్రకారం నిబంధనలు పాటించకుండా పరిపాలనా ఉత్తర్వుల ద్వారా ఉపసంహరించుకోవచ్చా? అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆయన బదిలీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొందాం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అర్నబ్ తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నెల 28న బాపట్ల- విశాఖ మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉండటంతో ముందస్తు సన్నద్ధతపై సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులు, వ్యవసాయం, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు.

సహాయక చర్యల కోసం 10 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. ఈనెల 26న ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27న అతి తీవ్ర తుపానుగా అర్నబ్ బలపడే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా సుమారు 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. కోనసీమ-యానాం-కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలనూ పరిశీలిస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా.. కొన్ని సందర్భాల్లో వాటి వేగం 140 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ఈనెల 27న ఉదయం నుంచే తీర ప్రాంతాల్లో గాలుల తీవ్రత పెరిగే సూచనలున్నాయని అధికారులు సీఎంకు వివరించారు.

సైకిల్‌పై ఇంటింటికీ.. డెలివరీ ఏజెంట్‌కు అనంత్ అంబానీ ఊహించని కానుక!



బైక్ కొనే స్తోమత లేక.. సైకిల్‌పై ఇంటింటికీ తిరుగుతూ డెలివరీలు చేస్తున్న ఓ గిగ్ వర్కర్‌కు ఊహించని కానుక లభించింది. అనంత్ అంబానీ తరఫున ప్రతినిధి ఆయనకు ఎలక్ట్రిక్ స్కూటర్‌ను బహుమతిగా అందజేశారు. ఈ క్రమంలోనే తీవ్ర భావోద్వేగానికి గురైన ఆ డెలివరీ ఏజెంట్ కంటతడి పెట్టారు. ముంబయికి చెందిన హుస్సేన్ మన్సూరి అనే ఇన్‌ఫ్లుయెన్సర్ దీనికి సంబంధించి ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా.. అది కాస్త వైరల్‌గా మారింది.

ముంబయిలో డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న సుజీత్ అనే వ్యక్తి సైకిల్‌పై విధులకు వెళుండగా రోడ్డుపై హుస్సేన్ మన్సూరి ఆయన్ను పలకరించారు. బైక్ ఎందుకు కొనుక్కోలేదని అడిగారు. అయితే.. చాలీచాలనీ వేతనంతో బండి కొనుగోలు చేసే శక్తి తనకు లేదని, అన్నింటి ధరలు పెరిగిపోయాయని ఆయన చెప్పారు. అయితే.. నీకో సర్‌ప్రైజ్ ఇస్తానని, డెలివరీ పూర్తి చేసి తిరిగి రావాలని హుస్సేన్ సూచించారు.

అలాగే తిరిగి వచ్చిన సుజీత్ కళ్లకు గంతలు కట్టి కొత్త స్కూటర్ రూపంలో సర్‌ప్రైజ్ ఇచ్చారు. అనంత్ అంబానీ తరఫున చిన్న బహుమతి అని తెలిపారు. దీంతో ఆయన ఆనందంతో ఉప్పొంగిపోయారు. మన్సూరిని హత్తుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. 'అనంత్ సేవా ఫౌండేషన్' చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ బహుమతిని అందజేసినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 26, 2026

జగదీష్ రెడ్డి పిచ్చి మాటలతో తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెప్పేందుకు ప్రయత్నం

వేముల వీరేశం, ప్రభుత్వ విప్, సిఎల్పీ మీడియా సెంటర్

హైదరాబాద్ అక్టోబర్ 25 జన తెలంగాణ

జగదీష్ రెడ్డి పిచ్చి మాటలతో తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నాడనీ మండిపడ్డారు
జగదీష్ రెడ్డి తన మాటలతో సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నాడనీ
చేసిన విధ్వంసం, నష్టాన్ని కప్పిపుచ్చుకునే ఆరాటంలో జగదీష్ రెడ్డి ఉన్నాడు..
విద్యుత్ శాఖ మంత్రిగా ఏనాడైనా సమీక్ష చేశావా..?
కమీషన్లు ఏరుకునే పనిలోనే జగదీష్ రెడ్డి ఉన్నాడని
శాఖలో ఏం జరుగుతుందో కనీస అవగాహన, జ్ఞానం లేని వ్యక్తి జగదీష్ రెడ్డి అని పేర్కొన్నారు
నల్గొండ జిల్లాపై ఏ మాత్రం పట్టులేని, ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాని అసమర్థ, పనికిమాలిన, పని లేని మంత్రి జగదీష్ రెడ్డి
నల్గొండ జిల్లా ప్రజలకు శాపం జగదీష్ రెడ్డి అని
యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం విదేశాల నుంచి బొగ్గు దిగుమతికి ఒప్పందాలు చేసుకున్నది నిజమా కాదా..?
యాదాద్రి పవర్ ప్లాంట్ అంచనాలు పెంచింది నిజమా కాదా..?
ప్రతిమా గ్రూప్‌కు యాదాద్రి పవర్ ప్లాంట్‌కు బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఇచ్చి, యాభై ఏళ్లకు లక్ష కోట్లు ఇచ్చే ప్రయత్నం చేసింది మీరు కాదా..?
ఇన్ని పాపాలు చేసి శ్రీరామచంద్రుడిలా మాట్లాడుతున్నాడు.
జగదీష్ రెడ్డి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నాడన్నారు
మార్కెట్‌లో తక్కువ ధరకే విద్యుత్ లభిస్తుంటే, ఎక్కువ ధరకు ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందం చేసుకున్నది మీరు కాదా..?
దీని వెనుక ఆంతర్యం ఏమిటి..? లోపాయికారీ ఒప్పందాలు ఏమిటి..?
ఇప్పుడు మార్కెట్‌లో విద్యుత్ కొరత ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం కంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నాంఅనీ అన్నారు
విద్యుత్ కొరత ఉన్నప్పటికీ, పంటలకు నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో విద్యుత్ కొనుగోలు చేస్తున్నాం. అనీ
20 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉన్నా సరఫరా చేస్తున్నాం అని
ఈ భారీ ఎత్తున విద్యుత్ డిమాండ్ ఉంటే ప్రభుత్వం ఇవ్వడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు
14 వేల మెగావాట్లకు మించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పంపిణీ చేయలేదు
కొడంగల్‌కు జగదీష్ రెడ్డి వెళ్లి చూసి రావాలి
మా ముఖ్యమంత్రి పైన కొడంగల్‌లో, కొండారెడ్డిపల్లిలో ఎంత ప్రేమ ఉందో నీకు తెలుస్తుందనీ తెలిపారు
సూర్యాపేట మున్సిపాలిటీలో జగదీష్ రెడ్డి ఎన్ని సీట్లు గెలిపించాడు..?
జగదీష్ రెడ్డి పెద్ద మేధావిని, లీడర్ అని అనుకుంటున్నాడు.. మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాడా..?
నల్గొండ జిల్లా రైతులకు నీళ్లు పారిస్తే ఎందుకు బీఆర్ఎస్ పార్టీని జగదీష్ రెడ్డి గెలిపించలేదు..?
సూర్యాపేటలో జగదీష్ రెడ్డి అత్తెసరు ఓట్లతోనే గెలిచాడు
జగదీష్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడనీ తెలిపారు
దొంగతనాలు బయటకు వస్తాయన్న భయంతోనే జగదీష్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు
ఎల్‌నినోను కూడా కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం అంటే మీకు ఏపాటి తెలివి ఉందో అర్థమవుతూనే ఉందనీ
అప్పుల కుప్ప తెలంగాణను ప్రజలకు ఇచ్చి, ఆస్తులు మాత్రం బీఆర్ఎస్ నాయకులు సంపాదించుకున్నారు
2015లో యాదాద్రి పవర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసి, 10



ఏళ్లు అయినా పూర్తి చేయలేకపోయారనీ ఆరోపించారు
కనీసం పర్యావరణ అనుమతులు కూడా తీసుకురాలేకపోయారు
యాదాద్రిలో ఐదో యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలుపెట్టింది మా ప్రభుత్వం కాదా..?
యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఇసుక, కంకర, భూసేకరణ పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకున్నారనీ
యాదాద్రిలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నష్టాన్ని మా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సరిచేస్తున్నారు.
తానే తెలివికల్లోడు అన్నట్లు జగదీష్ రెడ్డి వ్యవహారం ఉందనీ మండిపడ్డారు
జగదీష్ రెడ్డి నవ్వులో, మనసులో, వెటకారంలో, అణువణువునా విషమే. అని
జగదీష్ రెడ్డి విషం బారిన పడి నల్గొండ జిల్లా ఒక శాపంగా మారింది.
దోచుకొని దాచుకున్నాడు తప్ప, ఒక్క లిఫ్ట్ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయాడు
జగదీష్ రెడ్డి అంటే నల్గొండ జిల్లాకు గుండు సున్నా. అని గుర్తు చేశారు
మా సీఎం పైన మాట్లాడటానికి జగదీష్ రెడ్డికి బుద్ధి, జ్ఞానం ఉండాలనీ
యాదాద్రిని పూర్తి చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలపకుండా ప్రభుత్వంపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నావా..?
సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.
రైతులకు సక్రమంగా విద్యుత్ పంపిణీ చేయడానికి ఆరు ఐఏఎస్ అధికారులతో నిరంతరం సమీక్ష చేయిస్తున్నాంఅనీ అన్నారు
గత పదేళ్లలో రాష్ట్రాన్ని సంపూర్ణంగా భ్రష్టు పట్టించారనీ
దోపిడీ బయటపడుతుందన్న భయంతోనే అసెంబ్లీకి రాకుండా పారిపోయారనీ
ఉద్యమకారుల ముసుగులో బీఆర్ఎస్ నాయకులు ఇంకా ఫోజులు కొడుతున్నారు.. అహంకారంతో బతుకుతున్నారు
మీ అహంకారాన్ని బండకేసి కొట్టి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు.. తర్వాత వచ్చిన అన్ని ఎన్నికల్లో కూడా బండకేసి కొట్టారనీ తెలిపారు
అయినా అహంకార భాష పోవడం లేదు.. భవిష్యత్తులో మిమ్మల్ని తెలంగాణ ప్రజలు నమ్మరు
ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ నుంచి తెలంగాణ సమాజంపై నిరంతరం విషం చిమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయి
బీఆర్ఎస్ నుంచి పాఠాలు నేర్చుకునే స్థితిలో కాంగ్రెస్ లేద నీ పేర్కొన్నారు
కాంగ్రెస్ అంటే కరెంటు.. కరెంటు అంటే కాంగ్రెస్.. ఉచిత కరెంటుకు పేటెంట్ కాంగ్రెస్‌అని
బీఆర్ఎస్ హయాంలో కరువు లేకపోయినా రైతులకు సరిగా కరెంటు సరఫరా చేయలేదు
కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ తీసి చూస్తే పారిపోయారనీ
కేసీఆర్, ఆయన టీం నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారు..
నిజం మాట్లాడటం వాళ్ల డీఎన్ఏలో లేదనీ అన్నారు
అమరుల చితి మంటలపై చలికాచుకున్న చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిదనీ
బీఆర్ఎస్ లాంటి పనికిమాలిన పార్టీ ప్రతిపక్షంగా ఉండటం దురదృష్టకరం అని
వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదు
ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం మనుషుల్లా వ్యవహరించాలనీ అన్నారు
౧ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే భువనగిరి
మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడనీ తెలిపారు
30 వేల కోట్ల అంచనాలతో ప్రారంభించి లక్ష కోట్లకు తీసుకెళ్లి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయింది
కాళేశ్వరంలో నీళ్లు నిల్వవద్దని ఎన్డీఎస్ఏ స్పష్టంగా సూచనలు చేసిందనీ ధ్వజమెత్తారు
నైతికత, నిజాయితీ లేకుండా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారనీ
దొంగతనం చేసిన వాళ్లే అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు
లక్షన్నర కోట్లను గంగపాలు చేశారు.. మళ్లీ వాళ్లే అక్కడికిపోయి నీళ్లు ఎత్తిపోవాలని అడుగుతున్నారనీ ఆరోపించారు
ఎల్‌నినో వల్ల ప్రపంచం అంతా కరువు వచ్చింది
కరువుపై బీఆర్ఎస్ నాయకులు అర్థంపర్థం లేకుండా అబద్ధాలు చెబుతున్నారన్నారు
కాళేశ్వరం కూలినందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ
కాళేశ్వరం విషయంలో తెలంగాణ ప్రజలు ఎప్పటికీ కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లను క్షమించరు
తెలంగాణ ప్రజల ముందు తలవంచుకోకుండా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారనీ ధ్వజమెత్తారు
కమీషన్లు కొట్టేయాలన్న ఉద్దేశంతోనే డిజైన్లు మార్చి సెకండ్ ఫైల్స్ విధానంలో కాళేశ్వరం కట్టారనీ
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ప్రాజెక్టు ఎందుకు కుంగింది..?
కన్నెపల్లి పంపులు ఇప్పుడు ఆన్ చేస్తే కనీసం పది గంటలు కూడా నడిచే పరిస్థితి లేదనీ అన్నారు
కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలని ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు
నీరు ఎక్కువ అవసరం అయ్యే వరి వేయొద్దని రైతులకు సూచిస్తున్నాం అనీ సృష్టం చేశారు
తుమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల నిర్మించి ఉంటే సస్యశ్యామలం అయ్యేది
ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజంగా ఉత్తముడే
నల్గొండ జిల్లాతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం అని తెలిపారు
కమీషన్లు రావనే పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ పూర్తి చేయలేదు
పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయడానికి మా ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు
బీఆర్ఎస్ చేసిన పాపం, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు చేసిన పాపాల వల్లనే కరువు వచ్చింది
బొగ్గు లేని దగ్గర యాదాద్రిని నిర్మించి నాశనం చేశారు..
దొంగతనం చేసిన వాళ్లే మళ్లీ తమకు కాళేశ్వరం అప్పగించాలని అడుగుతున్నార చేస్తున్నారని అన్నారు

డాక్టర్ ఎస్.ఎన్. సుబ్బారావు (భాయీజీ) గారికి మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘన నివాళులు

కరీంనగర్ అక్టోబర్ 25 జన తెలంగాణ

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, చంబల్ గాంధీగా పేరుగాంచిన డాక్టర్ ఎస్.ఎన్. సుబ్బారావు (భాయీజీ) గారి ఐదవ వర్ధంతి (పుణ్యతిథి) సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ తీగలగుట్టపల్లి లోని మేయర్ క్యాంప్ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు. అక్టోబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. డాక్టర్ ఎస్.ఎన్. సుబ్బారావు తన జీవితమంతా దేశసేవకు, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడానికి అంకితం చేసిన మహనీయులని కొనియాడారు. కేవలం 13 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన, స్వాతంత్ర్యం అనంతరం గాంధేయ సిద్ధాంతాల స్ఫూర్తితో సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.
చంబల్ లోయల్లో బందిపోట్లుగా జీవించిన వారిని అహింసా మార్గంలోకి తీసుకువచ్చి, జనజీవన స్రవంతిలో కలిసేలా కృషి చేసిన గొప్ప మానవతావాది భాయీజీ అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ సేవా ఆశ్రమాన్ని స్థాపించి, వారికి పునరావాసం కల్పించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆచార్య వినోబా భావే, జయప్రకాశ్ నారాయణ్



వంటి ప్రముఖుల స్ఫూర్తితో పనిచేస్తూ శాంతి, అహింస, మానవతా విలువలను సమాజంలో పెంపొందించేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు.
యువతే దేశానికి వెన్నెముక అనే నమ్మకంతో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (చ్రీ)ను స్థాపించి, గ్రామస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల వరకు యువజన శిబిరాలను నిర్వహించారని మేయర్ పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత, మతసామరస్యాన్ని కాపాడటంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయంలో సేవా కార్యక్రమాల ద్వారా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించారని అన్నారు.
పద్మశ్రీ, పద్మవిభూషణ్ వంటి పురస్కారాలను స్వీకరించకుండా తన నిరాడంబర జీవితానికి, సేవా మార్గానికి ప్రాధాన్యతనిచ్చిన త్యాగశీలి భాయీజీ అని కొనియాడారు. జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటూ 94 ఏళ్ల వయసులో భారతమాత సేవలోనే తన జీవితాన్ని ముగించిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.
భాయీజీ మార్గదర్శకత్వంలో తాను కూడా దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను అలవర్చుకున్నానని, ప్రజాసేవలో ముందుకు సాగేందుకు ఆయన ఆశీస్సులు, స్ఫూర్తి తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని మేయర్ తెలిపారు. భాయీజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వైపీ కే. యాదవ రాజు అధ్యక్షతన నిర్వహించబడింది. అక్టోబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఆంగ్లభాష రిసోర్స్ పర్సన్ గడ్డం జగదీష్, మై భారత్ కరీంనగర్ మాజీ ప్రోగ్రామ్ కన్వీనర్ రవీందర్, గాజ శివరాం, ఎన్నం ప్రకాష్, గాండ్ల నరేష్, వడ్డేపల్లి రాజు, కొలగాని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
మహనీయుల సేవలు తరతరాలకు స్ఫూర్తి.. భాయీజీ ఆశయాలే యువతకు మార్గదర్శకం!

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో గోదావరి జలాల మళ్లింపునకు చర్యలు

హైదరాబాద్ అక్టోబర్ 25 జన తెలంగాణ

సింగూరు--మంజీరా సరఫరా ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ఏర్పాట్లులి
జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి పర్యవేక్షణలో పైప్‌లైన్ల అనుసంధాన పనులు
వెలిమెల వద్ద పనులను పరిశీలించిన టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎం రాజశేఖర్
ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడిని అధిగమించడమే లక్ష్యం
రానున్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నగరంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జలమండలి ముందస్తు చర్యలను ముమ్మరం చేసింది. జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లను చేపట్టింది.
సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ఆయా జలాలపై ఆధారపడిన ప్రాంతాలకు గోదావరి జలాలను మళ్లించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది.
ఇందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు (ూ==) సమీపంలోని



వెలిమెల గ్రామం వద్ద 3000 మి.మీ. వ్యాసం గల గోదావరి రింగ్ మెయిన్‌ను, 1200 మి.మీ. వ్యాసం గల మంజీరా ఫేజ్-×××, ×ఎ గ్రావిటీ మెయిన్ పైప్‌లైన్లతో అనుసంధానించే పనులు చేపట్టింది.
ఈ పనుల పురోగతిని జలమండలి టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎం రాజశేఖర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి, గోదావరి జలాలను సింగూరు--మంజీరా సరఫరా వ్యవస్థలోకి మళ్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ అనుసంధాన పనులు పూర్తయితే సింగూరు--మంజీరా సరఫరా ప్రాంతాలకు గోదావరి జలాలను అందించేందుకు వీలవుతుందని, తద్వారా నీటి ఎద్దడి పరిస్థితుల్లోనూ తాగునీటి సరఫరాలో

రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఛలో ఢిల్లీ

దానం నాగేందర్



హైదరాబాదు అక్టోబర్ 25 జన తెలంగాణ

ూఅతీ మీద దేశ వ్యాప్తంగా పోరాటం జరుగుతుందనీ చెప్పారు
బీహార్, బెంగాల్, యూపీ రాష్ట్రాలలో బీజేపీ ఓట్లు తొలగించి అధికారం లోకి వచ్చారు.
రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఛలో ఢిల్లీ కి ప్రతీ ఒక్కరూ రావాలనీ కోరారు
దేశం లోని ప్రతీ మారు మూల గ్రామం నుంచి వస్తున్నారు
బీఆర్ఎస్ నాయకులు.. జాలీ ట్రిప్ లో భాగంగా మేడిగడ్డ పర్యటనకు వెళ్లారనీ
ఎల్. ని. నో విపత్తు వల్ల ప్రపంచం అతలాకుతలం అవుతుంది. దీన్ని బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నారన్నారు
హైదరాబాద్ నీటి సమస్య తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలే ప్రయత్నాలు చేశాయి.
గోదావరి నది.. ఎల్లంపల్లి నుంచి పది టీఎంసీ ల నీటి ని హైదరాబాద్ కోసం కాంగ్రెస్ హయాంలోనే తెచ్చారనీ గుర్తు చేశారు
మేడిగడ్డ వద్ద బ్యారేజ్ గేట్లు మూస్తే.. ప్రమాదం ఉందని చీణూూ చెప్పింది.
మేడిగడ్డ నుంచి హైదరాబాద్ కోసం ఒక్క టీఎంసీ నీరు కూడా ఇప్పటి వరకు రాలేదనీ పేర్కొన్నారు
హైదరాబాద్ భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.
2027 జనవరి నాటికి హైదరాబాద్ కు మరో 5 టీఎంసీ ల నీరు రాబోతుందనీ తెలిపారు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

హైదరాబాదు అక్టోబర్ 25 జన తెలంగాణ

తేదీ.25-10-2026నాడు.సమయం.07.30గంటల కంటే ముందు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎఎ.ంం ఎమ్ఫ్ష్ట ఎవంయిస్త్రవ పంపగా శీఅ-ఎబ్ఎ కీమన్ తెలిపింది గుర్తు తెలియని వ్యక్తి ఎ.ఎ.అశీ.610/53 కెలవారి బ్యారక్ బజూశ్రీఅఅవ పట్టాలు వద్ద రైలు బండి ఢీ కొట్టగా అక్కడక్కడే పడి మృతిచెందినాడు అని ఎఎ.ంం. గారు కి చెప్పగ వారు ంష్ట్రశీ ంవఎబఅఎఝీఝఎ వారుకి ఎమ్ఫ్ష్ట ఎవంయిస్త్రవ పంపగా కేసు నమోదు చేసి విచారణ కు తీష్ట్రఎ 164 గారిని పంప గా అట్టి మృతుడు ూబఎష్ట్రుంవఱుశ్రీఖశ్రీ తీ/శీ ఝీయిఅ్జూబతీ,మధ్యప్రదేశ్ రాష్ట్రం అట్టి మృతుడురైలు పట్టాల దాటుచుండగా రైలు బండి ఢీ కొట్టగా అక్కడక్కడే పడి మృతి చెందినాడు పోస్టుమార్టం అనంతరం మృతుని బంధువులకు అప్పగించారు

కాంగ్రెస్‌కు భార్గవ్ దేశ్‌పాండే రాజీనామా.. కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

'ఇది ఒరిజినల్ కాంగ్రెస్ కాదు.. టీడీపీ, ఆర్ఎస్ఎస్ కాంగ్రెస్'
'లీవ్ కాంగ్రెస్.. సేవ్ తెలంగాణ' అంటూ భార్గవ్ దేశ్‌పాండే విజ్ఞప్తి



హైదరాబాద్ అక్టోబర్ 25 జన తెలంగాణ

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు భార్గవ్ దేశ్‌పాండే ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా భార్గవ్ దేశ్‌పాండే తెలంగాణ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. టీడీపీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ భావజాలాలు కలిగిన నాయకుల చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉందని ఆరోపించారు. తాను 2006 నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, అయితే అప్పటి కాంగ్రెస్‌కు, ఇప్పటి కాంగ్రెస్‌కు ఎంతో తేడా ఉందని వ్యాఖ్యానించారు.
కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలు
ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు పూర్తిగా రేవంత్ రెడ్డికి సరెండర్ అయిపోయారని భార్గవ్ దేశ్‌పాండే విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ చెప్పే మాటలకు, తెలంగాణలో కొనసాగుతున్న పాలనకు పూర్తి విరుద్ధంగా ఉందని ఆరోపించారు.
కేవలం రేవంత్ రెడ్డి వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న వాదన నిజమైతే, గతంలో తెలుగుదేశం పార్టీని ఎందుకు అధికారంలోకి తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి చుట్టూ ఉన్న నలుగురు, ఐదుగురు నాయకులు తప్ప మరెవరూ బాగుపడలేదని విమర్శించారు.
ఇది అసలైన కాంగ్రెస్ పార్టీ కాదని, తెలుగుదేశం, ఆర్ఎస్ఎస్ భావజాలంతో నడుస్తున్న కాంగ్రెస్ అని భార్గవ్ దేశ్‌పాండే వ్యాఖ్యానించారు. 'లీవ్ కాంగ్రెస్.. సేవ్ తెలంగాణ' అంటూ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 26, 2026

విద్యుత్ శాఖ మంత్రిగా ఏనాడైనా సమీక్ష చేశావా..?

వేముల వీరేశం, ప్రభుత్వ విప్, సిఎల్పీ మీడియా సెంటర్

హైదరాబాద్ అక్టోబర్ 25 జన తెలంగాణ

జగదీష్ రెడ్డి పిచ్చి మాటలతో తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నాడనీ మండిపడ్డారు

జగదీష్ రెడ్డి తన మాటలతో సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నాడు

చేసిన విధ్వంసం, నష్టాన్ని కప్పిపుచ్చుకునే ఆరాటంలో జగదీష్ రెడ్డి ఉన్నాడు

విద్యుత్ శాఖ మంత్రిగా ఏనాడైనా సమీక్ష చేశావా..?

కమీషన్లు ఏరుకునే పనిలోనే జగదీష్ రెడ్డి ఉన్నాడనీ

శాఖలో ఏం జరుగుతుందో కనీస అవగాహన, జ్ఞానం లేని వ్యక్తి జగదీష్ రెడ్డి

నల్గొండ జిల్లాపై ఏ మాత్రం పట్టులేని, ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాని అసమర్థ, పనికిమాలిన, పని లేని మంత్రి జగదీష్ రెడ్డి అని పేర్కొన్నారు

నల్గొండ జిల్లా ప్రజలకు శాపం జగదీష్ రెడ్డి

యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం విదేశాల నుంచి బొగ్గు దిగుమతికి ఒప్పందాలు చేసుకున్నది నిజమా కాదా..?

యాదాద్రి పవర్ ప్లాంట్ అంచనాలు పెంచింది నిజమా కాదా..?

ప్రతిమా గ్రూప్‌కు యాదాద్రి పవర్ ప్లాంట్‌కు బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఇచ్చి, యాభై ఏళ్లకు లక్ష కోట్లు ఇచ్చే ప్రయత్నం చేసింది మీరు కాదా..?

ఇన్ని పాపాలు చేసి శ్రీరామచంద్రుడిలా మాట్లాడుతున్నాడు

జగదీష్ రెడ్డి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నాడన్నారు

మార్కెట్‌లో తక్కువ ధరకే విద్యుత్ లభిస్తుంటే, ఎక్కువ ధరకు ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందం చేసుకున్నది మీరు కాదా..?

దీని వెనుక అంతర్యం ఏమిటి..? లోపాయికారీ ఒప్పందాలు ఏమిటి..?

ఇప్పుడు మార్కెట్‌లో విద్యుత్ కొరత ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం కంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నాం. అని వెల్లడించారు

విద్యుత్ కొరత ఉన్నప్పటికీ, పంటలకు నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో విద్యుత్ కొనుగోలు చేస్తున్నాం. అని

20 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉన్నా సరఫరా చేస్తున్నాం.

ఈ భారీ ఎత్తున విద్యుత్ డిమాండ్ ఉంటే ప్రభుత్వం ఇవ్వడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు

14 వేల మెగావాట్లకు మించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పంపిణీ చేయలేదనీ ఆరోపించారు

కొడంగల్‌కు జగదీష్ రెడ్డి వెళ్లి చూసి రావాలన్నారు

మా ముఖ్యమంత్రి పైన కొడంగల్‌లో, కొండారెడ్డిపల్లిలో ఎంత ప్రేమ ఉందో నీకు తెలుస్తుందన్నారు

సూర్యాపేట మున్సిపాలిటీలో జగదీష్ రెడ్డి ఎన్ని సీట్లు గెలిపించాడు..?

జగదీష్ రెడ్డి పెద్ద మేధావిని, లీడర్ అని అనుకుంటున్నాడు.. మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాడా..?

నల్గొండ జిల్లా రైతులకు నీళ్లు పారిస్తే ఎందుకు బీఆర్ఎస్ పార్టీని జగదీష్ రెడ్డి గెలిపించలేదు..?

సూర్యాపేటలో జగదీష్ రెడ్డి అత్తెసరు ఓట్లతోనే గెలిచాడు.

జగదీష్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడనీ మండిపడ్డారు

దొంగతనాలు బయటకు వస్తాయన్న భయంతోనే జగదీష్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు.

ఎల్‌నినోను కూడా కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం అంటే మీకు ఏపాటి తెలివి ఉందో అర్థమవుతూనే ఉంది.

అప్పుల కుప్ప తెలంగాణను ప్రజలకు ఇచ్చి, ఆస్తులు మాత్రం బీఆర్ఎస్ నాయకులు సంపాదించుకున్నారన్నారు

2015లో యాదాద్రి పవర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసి, 10



ఏళ్లు అయినా పూర్తి చేయలేకపోయారు

కనీసం పర్యావరణ అనుమతులు కూడా తీసుకురాలేకపోయారన్నారు

యాదాద్రిలో ఐదో యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలుపెట్టింది మా ప్రభుత్వం కాదా..?

యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఇసుక, కంకర, భూసేకరణ పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకున్నారు..

యాదాద్రిలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నష్టాన్ని మా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సరిచేస్తున్నారన్నారు

తానే తెలివికల్లోడు అన్నట్లు జగదీష్ రెడ్డి వ్యవహారం ఉందనీ

జగదీష్ రెడ్డి నవ్వులో, మనసులో, వెటకారంలో, అణువణువునా విషమే. అని

జగదీష్ రెడ్డి విషం బారిన పడి నల్గొండ జిల్లా ఒక శాపంగా మారింది.

దోచుకొని దాచుకున్నాడు తప్ప, ఒక్క లిఫ్ట్ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయాడనీ ఆరోపించారు

జగదీష్ రెడ్డి అంటే నల్గొండ జిల్లాకు గుండు సున్నా

మా సీఎం పైన మాట్లాడటానికి జగదీష్ రెడ్డికి బుద్ధి, జ్ఞానం ఉండాలన్నారు

యాదాద్రిని పూర్తి చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలపకుండా ప్రభుత్వంపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నావా..?

సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది

రైతులకు సక్రమంగా విద్యుత్ పంపిణీ చేయడానికి ఆరు ఐఏఎస్ అధికారులతో నిరంతరం సమీక్ష చేయిస్తున్నాం అని

గత పదేళ్లలో రాష్ట్రాన్ని సంపూర్ణంగా భ్రష్టు పట్టించారు

దోపిడీ బయటపడుతుందన్న భయంతోనే అసెంబ్లీకి రాకుండా పారిపోయారు

ఉద్యమకారుల ముసుగులో బీఆర్ఎస్ నాయకులు ఇంకా ఫోజులు కొడుతున్నారు.. అహంకారంతో బతుకుతున్నారు

మీ అహంకారాన్ని బండకేసి కొట్టి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు.. తర్వాత వచ్చిన అన్ని ఎన్నికల్లో కూడా బండకేసి కొట్టారనీ గుర్తు చేశారు

అయినా అహంకార భాష పోవడం లేదు.. భవిష్యత్తులో మిమ్మల్ని తెలంగాణ ప్రజలు నమ్మరు

ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ నుంచి తెలంగాణ సమాజంపై నిరంతరం విషం చిమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయనీ

బీఆర్ఎస్ నుంచి పాఠాలు నేర్చుకునే స్థితిలో కాంగ్రెస్ లేదన్నారు

కాంగ్రెస్ అంటే కరెంటు.. కరెంటు అంటే కాంగ్రెస్.. ఉచిత కరెంటుకు పేటెంట్ కాంగ్రెస్ అని

బీఆర్ఎస్ హయాంలో కరువు లేకపోయినా రైతులకు సరిగా కరెంటు సరఫరా చేయలేదనీ

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ తీసి చూస్తే పారిపోయారన్నారు

కేసీఆర్, ఆయన టీం నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారు..

నిజం మాట్లాడటం వాళ్ల డీఎన్ఏలో లేదన్నారు

అమరుల చితి మంటలపై చలికాచుకున్న చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిదనీ

బీఆర్ఎస్ లాంటి పనికిమాలిన పార్టీ ప్రతిపక్షంగా ఉండటం దురదృష్టకరం అని

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదనీ

ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం మనుషుల్లా వ్యవహరించాలన్నారు

ఈ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే భువనగిరి

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడనీ

30 వేల కోట్ల అంచనాలతో ప్రారంభించి లక్ష కోట్లకు తీసుకెళ్లి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయింది.

కాళేశ్వరంలో నీళ్లు నిల్వవద్దని ఎన్డీఎస్ఏ స్పష్టంగా సూచనలు చేసిందనీ వివరించారు

నైతికత, నిజాయితీ లేకుండా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారనీ

దొంగతనం చేసిన వాళ్లే అద్దదిద్దంగా మాట్లాడుతున్నారు

లక్షన్నర కోట్లను గంగపాలు చేశారు.. మళ్లీ వాళ్లే అక్కడికిపోయి నీళ్లు ఎత్తిపోవాలని అడుగుతున్నారు

ఎల్‌నినో వల్ల ప్రపంచం అంతా కరువు వచ్చిందనీ

కరువుపై బీఆర్ఎస్ నాయకులు అర్థంపర్థం లేకుండా అబద్ధాలు చెబుతున్నారు

కాళేశ్వరం కూలినందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు

కాళేశ్వరం విషయంలో తెలంగాణ ప్రజలు ఎప్పటికీ కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లను క్షమించరు

తెలంగాణ ప్రజల ముందు తలవంచుకోకుండా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారనీ ధ్వజమెత్తారు

కమీషన్లు కొట్టేయాలన్న ఉద్దేశంతోనే డిజైన్లు మార్చి సెకండ్ ఫైల్స్ విధానంలో కాళేశ్వరం కట్టారు

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ప్రాజెక్టు ఎందుకు కుంగింది..?

కన్నెపల్లి పంపులు ఇప్పుడు ఆన్ చేస్తే కనీసం పది గంటలు కూడా నడిచే పరిస్థితి లేదనీ అన్నారు

కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలని ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు

నీరు ఎక్కువ అవసరం అయ్యే వరి వేయొద్దని రైతులకు సూచిస్తున్నాం అని తెలిపారు

తుమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల నిర్మించి ఉంటే సస్యశ్యామలం అయ్యేది

ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజంగా ఉత్తముడే అని పేర్కొన్నారు

నల్గొండ జిల్లాతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

కమీషన్లు రావనే పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ పూర్తి చేయలేదనీ వెల్లడించారు

పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయడానికి మా ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు

బీఆర్ఎస్ చేసిన పాపం, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు చేసిన పాపాల వల్లనే కరువు వచ్చిందనీ

బొగ్గు లేని దగ్గర యాదాద్రిని నిర్మించి నాశనం చేశారు

దొంగతనం చేసిన వాళ్లే మళ్లీ తమకు కాళేశ్వరం అప్పగించాలని అడుగుతున్నారు అని తెలిపారు

అన్నసమారాధన కార్యక్రమం



కూకట్పల్లి అక్టోబర్ 25 జన తెలంగాణ

కూకట్పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో శాంతిపూజా అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆయనతోపాటు లిగొట్టిముక్కుల వెంకటేశ్వర రావు , ఆలయ చైర్మన్ రాచమళ్ళ బిక్షపతి గౌడ్, బీబ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కర్మా పెంటయ్య, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు తూము సంతోష్, అస్లాం, రాచమళ్ళ శేఖర్ గౌడ్, ఎల్లేష్ యాదవ్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామ అభివృద్ధే లక్ష్యం.. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక

అమరచింత మండలంలోని 14 గ్రామాలపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



హైదరాబాద్ అక్టోబర్ 25 జన తెలంగాణ

మక్తల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఈ రోజు అమరచింత మండలంలోని 14 గ్రామాల అభివృద్ధిపై కూలంకషంగా చర్చిస్తూ, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు.

ప్రతి గ్రామానికి 20 నుంచి 30 నిమిషాల సమయం కేటాయించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, తక్షణమే పరిష్కరించాల్సిన అంశాలు, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరంగా చర్చించారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కార మార్గాలు, చేపట్టాల్సిన పనులు, అమలు చేయాల్సిన కార్యాచరణతో మంత్రి స్వయంగా ప్రత్యేక నోట్ రూపొందించి, నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....

సాధారణంగా పట్టణాలు, మండల కేంద్రాల్లోని సమస్యలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నప్పటికీ, మారుమూల గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా పరిష్కారం కావాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యతనిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ సమీక్షలు దోహదపడనున్నాయని తెలిపారు .

గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమగ్ర అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రాధాన్యత క్రమంలో చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

సమస్యలను గుర్తించడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కారానికి గడువును నిర్ణయించి పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే మక్తల్ నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందనే దృక్పథంతో స్థానిక సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతానికి గ్రామాల వారీగా సమీక్షలు దోహదపడనున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

ఎల్‌నినో ప్రభావం.. మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి: ఎ+హ్రాణజూ సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాదు అక్టోబర్ 25 దిన తెలంగాణ

షాద్‌నగర్ డివిజన్‌లో వ్యవసాయ విద్యుత్ సరఫరాపై ఆకస్మిక క్షేత్రస్థాయి తనిఖీలు.. రైతులు, విద్యుత్ సిబ్బందితో ముఖాముఖి

మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా సాగు విధానాల్లో మార్పులు చేసుకుంటూ, తక్కువ నీరు, తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో అధిక ఆదాయం పొందే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎ+హ్రాణజూ) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ సూచించారు.

ఎల్ నినో ప్రభావం వలన వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా రైతులు నూతన సాగు పద్ధతులను పరిశీలించాలని, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.

ఈ నేపథ్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని రాయికల్, విట్యాల, రామేశ్వరం గ్రామాల్లో సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటీ) వి. శివాజీతో కలిసి ఆకస్మిక క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా (ఘా+హా) పరిస్థితులను, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును పరిశీలించి, రైతులకు నాణ్యమైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు.

తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటలు.. అధిక ఆదాయంపై రైతులు దృష్టి సారించాలి

వరి సాగుకు అధిక నీరు అవసరమయ్యే నేపథ్యంలో, రైతులు తమ భూమి విస్తీర్ణం, నీటి లభ్యత, పెట్టుబడి సామర్థ్యాన్ని బట్టి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని సీఎండీ సూచించారు. ఒకటి, రెండు గుంటల చిన్న విస్తీర్ణం నుంచి ఎకరం, రెండు ఎకరాల భూమిలోనూ ఆకుకూరలు, మునగ, కూరగాయలు, పూల తోటలు వంటి పంటలను సాగు చేసే అవకాశాలను అన్వేషించాలని తెలిపారు.

పంటల సాగుతో పాటు పాడి పరిశ్రమ, చేపల పెంపకం, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాల ద్వారా అదనపు ఆదాయం పొందే మార్గాలను కూడా రైతులు పరిశీలించాలని సూచించారు. నీరు, పెట్టుబడి, శ్రమను సమర్థంగా వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకునే దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు.

ఖష్ట్రవవ్ఱ =ఢణ బృందంతో చర్చ.. తక్కువ భూమిలో లాభదాయక వ్యవసాయంపై పరిశీలన



షాద్‌నగర్ ప్రాంతంలో పనిచేస్తున్న ఖష్ట్రవవ్ఱ సంస్థ పరిశోధన, అభివృద్ధి (=ఢణ) బృందంతో సీఎండీ చర్చించారు. తక్కువ భూమిలో, తక్కువ నీటితో, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ వివిధ పంటలు, కూరగాయలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు.

స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాగు పద్ధతులు, నీటి సమర్థ వినియోగం, పంటల వైవిధ్యంతో రైతులకు ప్రయోజనం చేకూర్చే విధానాలపై చర్చించారు. చిన్న విస్తీర్ణంలోనూ లాభదాయకమైన వ్యవసాయాన్ని చేపట్టేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించారు.

విట్యాల గ్రామంలో పాడి పరిశ్రమ పరిశీలన

వ్యవసాయంతో పాటు అనుబంధ ఆదాయ మార్గాల ప్రాధాన్యాన్ని వివరించే క్రమంలో సీఎండీ విట్యాల గ్రామంలో ఒక రైతు నిర్వహిస్తున్న పాడి షెడ్డును సందర్శించారు. పాడి పరిశ్రమ నిర్వహణ విధానం, పశువుల సంరక్షణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, పాడి ద్వారా లభిస్తున్న ఆదాయం తదితర అంశాలను రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుతో పాటు పాడి పరిశ్రమ వంటి అనుబంధ రంగాలను కూడా పరిశీలించడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించుకోవచ్చని తెలిపారు. స్థానిక పరిస్థితులకు అనువైన, ఆచరణ సాధ్యమైన ప్రత్యామ్నాయాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరాపై ప్రత్యక్ష పర్యవేక్షణ

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును సీఎండీ పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్లు పదేపదే విఫలం కావడానికి గల కారణాలు, విద్యుత్ లైన్లలో తలెత్తుతున్న సమస్యలు, సరఫరా నాణ్యతను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన సాంకేతిక చర్యలపై అధికారులతో చర్చించారు.

ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించి, రైతులకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

గ్రౌండ్ స్టాఫ్‌తో సమావేశం.. క్షేత్రస్థాయి సమస్యలపై ఆరా

పర్యటనలో భాగంగా సీఎండీ విద్యుత్ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశమై, లైన్‌మెన్లు, ఇతర ఉద్యోగులతో నేరుగా మాట్లాడారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, విద్యుత్ లైన్లలో లోపాల గుర్తింపు, సరఫరా మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

క్షేత్రస్థాయి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని, విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ పర్యటనలో ఎ+హ్రాణజూ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటీ) వి. శివాజీ షాద్‌నగర్ రూరల్ డీఈ శ్యాంసుందర్ రెడ్డి , ఏఈలు సత్యనారాయణ షణ్ముఖ రెడ్డి, వినోద్, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లు.. తుదిజాబితా ప్రకటించిన ఈసీ



విజయవాడ: రాష్ట్రంలోని 28 జిల్లాల్లో పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల పరిశీలన అనంతరం తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 9,829 ఎంపీటీసీ స్థానాలకు గానూ 46,045 నామినేషన్లు సరిగా ఉన్నాయని వెల్లడించింది. ఇందులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు 19,760 కాగా, వైకాపా 17,726 మంది, జనసేన 4,330, భాజపా 1049 మంది కాగా ఇండిపెండెంట్లు 2012 మంది ఉన్నారు. జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతున్న 659 స్థానాలకు గాను 4770 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని తేల్చింది. ఇందులో తెలుగుదేశం 1693, వైకాపా 1445 మంది, జనసేన 587, భాజపా 227 మంది కాగా ఇండిపెండెంట్లు 227 మంది ఉన్నారు.

జిల్లాల వారీ గణాంకాలు పరిశీలిస్తే జడ్పీటీసీలు ఎక్కువగా ఉన్న కడప జిల్లాలో 39 స్థానాలకు 215 మంది అభ్యర్థుల నామినేషన్లు సరిగా ఉన్నట్టు నిర్ధారించారు. అతి తక్కువ జడ్పీటీసీలు ఉన్న విశాఖ జిల్లాలో నాలుగు స్థానాలకు 46 నామినేషన్లు అర్హత సాధించాయి. అత్యధిక నామినేషన్లు తిరుపతి జిల్లాలోని 35 జడ్పీటీసీ స్థానాలకు 280 నామినేషన్లు ఆమోదం పొందాయి. రాష్ట్రంలో జడ్పీటీసీ స్థానాలకు 5,724 నామినేషన్లు దాఖలు కాగా, వాటిలో 4,770 నామినేషన్లలో అన్ని పత్రాలు సరిగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. 954 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎంపీటీసీలకు సంబంధించి 51,902 నామినేషన్లు దాఖలు కాగా, అందులో 46,045 నామినేషన్లు సరిగా ఉన్నట్టు నిర్ధారించారు. 5857 నామినేషన్లు తిరస్కరించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

బహుముఖీన సాహితీ వేత్త ఆచార్య బండ సరోజన మృతి కి సంతాపం

బహుముఖీన సాహితీ వేత్త ఆచార్య బండ సరోజన ఇటీవలనే(గురు వారం)మృతి చెందారు తెలంగాణ అస్తిత్వం తో రచయిత్రిగా ఆరు దశాబ్దాలు విశేష కృషి చేసిన సరోజన మృతి పై సాహితీ వేత్తల స్పందన అంతగా లేదని విఖ్యాత కవి పద్మ భూషణ్ అవార్డ్ గ్రహీత బోయి భీమన్న సతీమణి ప్రముఖ గాయని హైమవతి భీమన్న ఆవేదన వ్యక్తం చేశారు

సరోజన సాహితీ కృషి నీ హైమవతి భీమన్న వివరించారు

విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ఆచార్యురాలు, తెలుగు సాహిత్యానికి అంకితమైన రచయిత్రి, స్త్రీ విద్యాభ్యుదయానికి కృషి చేసిన పరిశోధకురాలు, ఆకాశవాణి కళాకారిణి డాక్టర్ బండ సరోజన గారు.ఆమె జీవితం విద్య, సాహిత్యం, సంస్కృతి, సామాజిక చైతన్యం, మహిళా సాధికారతల సమ్మేళనం. తన జ్ఞానాన్ని సమాజానికి పంచుతూ, అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న విశిష్ట వ్యక్తిత్వం ఆమెది.1941 ఏప్రిల్ 3న తెలంగాణలో బండ మల్లయ్య, బండ అంబమ్మ దంపతులకు జన్మించిన సరోజన గారు చిన్ననాటి నుంచే తెలుగు భాష, సాహిత్యం, జానపద కళలు, సంస్కృతి పట్ల మక్కువ పెంచుకున్నారు.తెలుగులో ఎం.ఏ., ఎం.ఎడ్., పిహెచ్.డి. పట్టాలను పొందిన ఆమె, ఆంధ్రప్రదేశ్ పాఠశాల పాఠ్యపుస్తకాలలో స్త్రీల హోదా, చిత్రణ అనే అంశంపై పరిశోధన చేశారు. స్త్రీలకు సముచిత స్థానం, సమాన అవకాశాలు, గౌరవం కల్పించడంలో విద్య పోషించే పాత్రను తన పరిశోధన ద్వారా వెలుగులోకి తీసుకువచ్చారు.ఆమె వృత్తిజీవితం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (రాజు=), ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా పథకం (ూూూజూ), హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నతస్థాయి విద్యా అధ్యయన సంస్థ (xూూజు)లతో ముడిపడి ఉంది. ఆచార్యురాలిగా, విద్యా పరిశోధకురాలిగా, పాఠ్యపుస్తక రచయిత్రిగా, సంపాదకురాలిగా, విషయ నిపుణురాలిగా విశేష సేవలందించారు. 1994లో ఇంగ్లాండ్‌లోని లీడ్స్ విశ్వవిద్యాలయంలో పాఠ్యప్రణాళిక రూపకల్పన, పాఠ్యపుస్తక రచనలో ప్రత్యేక శిక్షణ పొందారు. అనంతరం ఆమె రచించిన ఒకటి, రెండవ తరగతుల తెలుగు వాచకాలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రశంసలు పొందాయి. ఆ పాఠ్యపుస్తకాలు 1994 నుండి 2008 వరకు సుమారు పద్నాలుగు సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు ఉపయోగపడ్డాయి.పాఠశాల విద్యతో పాటు వయోజన విద్య, ఉపాధ్యాయ శిక్షణ, తెలుగు బోధనా పద్ధతుల అభివృద్ధికి ఆమె కృషి చేశారు. గోండు, సవర భాషలలో గిరిజన పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కూడా భాగస్వాములయ్యారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే ఆశయాన్ని ఆచరణలో చూపించారు.సాహిత్యరంగంలో డా. సరోజన గారిది బహుముఖ ప్రజ్ఞ. గేయం, పాట, కథ, నాటకం, వ్యాసం, ప్రసంగం, వాచక రచన వంటి అనేక ప్రక్రియలలో రచనలు చేశారు. విద్యా సంబంధిత రచనలతో పాటు సాహిత్య రచనలు, అనేక గ్రంథాలు, వందలాది వ్యాసాలతో తెలుగు సాహిత్యానికి సేవలందించారు.ఆమె ప్రముఖ రచనలలో సప్తస్వరాలు, ఒక పువ్వు పూసింది, ఎర్రమందారం, అనంతవైభవం సావనీర్, లచ్చుమమ్మ ముచ్చట్లు, అక్షరమే ఆయుధం, ప్రకృతికే ఆభరణాలు, అక్షర రూపాలు, అలాగే ఆమె ఆత్మకథ సరోజం ముఖ్యమైనవి.ఆమె రచనలలో స్త్రీల జీవనానుభవాలు, సామాజిక చైతన్యం, మానవీయ విలువలు, విద్యా ప్రాధాన్యం, జానపద సంస్కృతి, అభ్యుదయ భావజాలం ప్రతిబింబించాయి.ఆకాశవాణి కళాకారిణిగా కూడా ఆమెకు విశిష్ట గుర్తింపు ఉంది. 1980ల నుండి ఆకాశవాణితో అనుబంధం కొనసాగిస్తూ నాటకాలు, ప్రసంగాలు, ముచ్చట్లు, చర్చలు, విద్యా కార్యక్రమాలలో పాల్గొన్నారు. బాలికల విద్య, స్త్రీ సాధికారత, అక్షరాస్యత, సామాజిక అభివృద్ధి వంటి అంశాలను ప్రజలకు చేరువ చేశారు. తరగతి గదికి పరిమితం కాని విద్యను రేడియో మాధ్యమం ద్వారా సమాజానికి అందించారు.విద్యా, సాహిత్య, సామాజిక రంగాలలో ఆమె చేసిన సేవలకు భారతదేశంలోనూ, అమెరికాలోనూ అనేక సన్మానాలు, పురస్కారాలు లభించాయి. ఉత్తమ విద్యావేత్తగా, ప్రతిభావంతమైన రచయిత్రిగా, విశిష్ట మహిళగా వివిధ సంస్థల గుర్తింపును పొందారు.ఆమె జీవితం కేవలం వ్యక్తిగత విజయాల ప్రస్థానం కాదు. అది విద్య పట్ల అంకితభావానికి, సాహిత్యం పట్ల ప్రేమకు, మహిళల అభ్యున్నతి పట్ల నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం.ఆమె రాసిన అక్షరాలు పుస్తకాలలో నిలిచిపోతాయి. ఆమె బోధించిన పాఠాలు తరతరాలకు మార్గదర్శకమవుతాయి. ఆమె ఆశయాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి.డా. బండ సరోజన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె జ్ఞానం, రచనలు, సేవలు, విలువలు చిరస్థాయిగా నిలిచిపోతాయి.విద్యకు అంకితమైన జీవితం. సాహిత్యానికి అర్పించిన కలం. స్త్రీ సాధికారతకు వినిపించిన గళం. కుటుంబానికి ప్రేమను పంచిన మాతృమూర్తి.ఆమె జీవితం ఒక ఆదర్శం. ఆమె అక్షరం ఒక శాశ్వత జ్ఞాపకం. ఆమె వారసత్వం చిరస్మరణీయం.



పేరుపాలెం సెంటర్లో రహదారిపైనే దుకాణాలు!

- ప్రయాణికులు, స్థానికులకు తప్పని ఇబ్బందులు
- రహదారిపై ఆక్రమణలతో రాకపోకలకు అంతరాయం

మొగల్తూరు మండలంలోని పేరుపాలెం సెంటర్లో రహదారిపైనే దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై దుకాణాలు నిర్వహిస్తుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేరుపాలెం సెంటర్ నిత్యం వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో రహదారిపైనే దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల రహదారి అందుబాటులో ఉన్న విస్తీర్ణం తగ్గి ప్రయాణికులు



ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

రహదారులు ప్రయాణానికెనా.?

రహదారులు ప్రజల రాకపోకలకు ఉపయోగపడాల్సి ఉండగా, వాటిపైనే దుకాణాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వ్యాపారాలు నిర్వహించుకోవడానికి అభ్యంతరం లేకపోయినా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు.

అధికారులు స్పందించాలి!

పేరుపాలెం సెంటర్లో రహదారిపై దుకాణాల నిర్వహణతో ఏర్పడుతున్న సమస్యను సంబంధిత అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. రహదారులకు అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పేరుపాలెం సెంటర్లో రహదారిపై ఏర్పడుతున్న అడ్డంకులను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మాజీ మంత్రి విడదల రజిని ని పరామర్శించిన వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు

చిలకలూరిపేటలోని మాజీ మంత్రి విడదల రజిని నివాసానికి వైఎస్సార్‌సీపీ కి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు వెళ్లారు. వారిలో మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి విడదల రజిని కలిసి పరామర్శించారు.



బండి ముత్యాలమ్మను దర్శించుకున్న ప్రముఖ వ్యాపారవేత్త సత్తినేని తాతాజీ

మొగల్తూరు మండలం కొత్తట గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సత్తినేని తాతాజీ ముత్యాలపల్లిలో వెలసి యున్న శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందారు. స్థానికంగా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



:కనులపండువగా క్రిష్ణారెడ్డి దంపతులచే శ్రీ వేంకటేశ్వరుని కల్యాణం...









మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాస కళ్యాణం భక్తుల భక్తి భావాల నడుమ కనులపండువగా ఒక వేడుకగా జరిగింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులతో పాటు వారి కుమారులు వేంకట మానస్ వేంకట ప్రణయ్ కుటుంబ సమేతంగా నిర్వహించిన ఈ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవంలో పాల్గొని, వీక్షించి భక్తి తన్మయత్వంలో పరవశించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణ మధ్య శాస్త్రోక్తంగా ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపానికి తోడ్కొని వచ్చి స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమం మొత్తం భక్తి పారవశ్యంతో సాగి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి, పుష్పాలతో అలంకరించిన మండపంలో కళ్యాణం జరిపారు. స్వామివారికి పల్లకీ సేవను చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణంలో భక్తులకు సకల వసతుల్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కళ్యాణ ఏర్పాట్లను నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షించారు. ఈ కళ్యాణం లో మెయిల్ సీఈఓ పురిటిపాటి వేంకట సుబ్బారెడ్డి, సుమలత దంపతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరగిన వెల్దుర్తి మండల ఎంపీటీసీ నామినేషన్



వెల్దుర్తి మండల ఎంపీటీసీ నామినేషన్ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వం లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డి, కళ్ళం రామాంజి రెడ్డి, సంజీవరెడ్డి, కాటోయే ఎంపీపీ దేశావత్ మల్లయ్య నాయక్ కి మండలంలోని ప్రతి ఒక్క గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు చాలా సహకరించారు. ఈ నామినేషన్ సందర్భంగా మండల ఆఫీసు నుండి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నివాసం వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గొర్ల వారి పుట్టినరోజు వేడుకలు

రుద్విక్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అంజిబాబు





అనాకోడరు గ్రామంలో గొర్ల నాగరాజు మనవడు రుద్విక్ మొదటి పుట్టినరోజు వేడుకలలో ఆదివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని రుద్విక్ కు ఆశీర్వాదాలు అందించి అక్షింతలు వేశారు. రుద్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా 100 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. రుద్విక్ ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు.

చిట్టవరం ఎంపీటీసీ అభ్యర్థిగా ఉమాలక్ష్మి ఇంటింటా ప్రచారం



ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం చిట్టవరం ఎంపీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున బుడితి శ్రీనివాస్ సతీమణి ఉమాలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు, నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆశీస్సులతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. నామినేషన్ అనంతరం శనివారం ఆమె చిట్టవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొంటూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

లక్ష మెజారిటీ టార్గెట్-మంత్రి నారాయణ త్రిశూల వ్యూహం

- నెల్లూరు మేయర్ పీఠమే లక్ష్యంగా కూటమి దూకుడు.
- ప్రత్యర్థుల డిపాజిట్ల గల్లంతే టార్గెట్
- రూప్ కుమార్ యాదవ్ గెలుపు కోసం మంత్రి ప్రత్యేక కార్యాచరణ.
- డివిజన్ల వారీగా ప్రచారానికి పదునుపెడుతున్న నారాయణ



నెల్లూరు నగరపాలక సంస్థలో మేయర్ పీఠాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడమే లక్ష్యంగా మంత్రి పొంగూరు నారాయణ వక్కా ఎన్నికల వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. లక్షకు పైగా మెజారిటీని లక్ష్యంగా నిర్దేశించుకుని, ప్రత్యర్థి పార్టీకి గట్టి షాక్ ఇవ్వాలనే పట్టుదలతో ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మంత్రి తన సొంత ఎన్నికను తలపించే స్థాయిలో ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్నారు.

ఒకవైపు కుటుంబ సభ్యులతో రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూనే,మరోవైపు రోజుకు సుమారు 15 డివిజన్లలో ఆత్మీయ సమావేశాలు, ముఖ్య నేతలతో భేటీలతో బిజీగా గడుపుతున్నారు. డివిజన్ల వారీగా రాజకీయ పరిస్థితులు, అభ్యర్థుల బలాబలాలు, స్థానిక సమస్యలు, ఓటర్ల స్పందనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రచారంలో ఎక్కడా అలసత్వానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు.

ఎన్నికల ప్రచారాన్ని మూడు ప్రధాన కోణాల్లో ముందుకు తీసుకెళ్తున్నారు. మొదటిది.. కుటుంబ సభ్యులతో ప్రజల్లోకి వెళ్లి ఓటర్లను నేరుగా కలవడం. రెండోది డివిజన్ల వారీగా నేతలు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయడం. మూడోది మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్‌తో పాటు జనసేన, బీజేపీ అభ్యర్థుల విజయానికి అవసరమైన రాజకీయ సమీకరణాలను బలోపేతం చేయడం. ఈ త్రిముఖ కార్యాచరణతో నగరంలో కూటమి ప్రచారానికి మరింత ఊపు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

రూరల్ నియోజకవర్గంలోనూ కూటమి ప్రచారం వేగం పెంచుకుంది. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ఎంపీ, మేయర్ అభ్యర్థి వేర్వేరుగా ప్రచార కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తున్నారు. డివిజన్ల వారీగా ఓటర్లను కలుస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నగరంతో పాటు రూరల్‌లోనూ సమన్వయంతో పనిచేసేలా మంత్రి వ్యూహరచన చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఎన్నికల్లో కేవలం ప్రచార హడావుడే కాకుండా, ప్రతి డివిజన్‌లో సమర్థమైన క్షేత్రస్థాయి యంత్రాంగం పనిచేయాలన్నది మంత్రి లక్ష్యంగా కనిపిస్తోంది. ముఖ్య నేతలతో సమీక్షలు, కార్యకర్తలతో సమావేశాలు, అభ్యర్థులతో సమన్వయం ద్వారా ప్రచారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జనసేన, బీజేపీ అభ్యర్థుల విజయానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కూటమి ఐక్యతను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నారు.

మరోవైపు, ఈ సమన్వయపూర్వక ప్రచారంతో వైఎస్ఆర్సీపీపై ఒత్తిడి పెంచాలన్నది మంత్రి వ్యూహంగా కనిపిస్తోంది. లక్ష మెజారిటీ లక్ష్యంగా మంత్రి నారాయణ వేస్తున్న అడుగులు, డివిజన్ల వారీగా సాగుతున్న ప్రచారం, మేయర్ అభ్యర్థి గెలుపుపై పెడుతున్న ప్రత్యేక దృష్టి నెల్లూరు నగర రాజకీయాల్లో ఎన్నికల వేడిని మరింత పెంచుతున్నాయి.

మేయర్ అభ్యర్థి రూప్ ను గెలిపించండి,,,

-- నెల్లూరు 21, 24వ డివిజన్లలో కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఎన్నికల ప్రచారం

-- మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ గారి కృషితో వేల కోట్ల నిధులతో రోడ్లు, పార్కులు, పాఠశాలల అభివృద్ధి

-- దోమల సమస్య పరిష్కారానికి క్లోజ్డ్ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి

-- అనుభవజ్ఞుడు, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మేయర్ అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారిని సైకిల్ గుర్తుపై గెలిపించాలని పిలుపు

-- 24వ డివిజన్ టీడీపీ అభ్యర్థి శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారిని సైకిల్ గుర్తుపై, 21వ డివిజన్ జనసేన అభ్యర్థి శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారిని గ్లాస్ గుర్తుపై గెలిపించాలని విజ్ఞప్తి



స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి నెల్లూరు అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరు 24వ డివిజన్ పరిధిలోని చిల్ట్రెన్స్ పార్కులో 21వ డివిజన్ కార్పొరేటర్ కూటమి అభ్యర్థి శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారు (జనసేన), 24వ డివిజన్ కార్పొరేటర్ కూటమి అభ్యర్థి శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారి (తెలుగుదేశం) తరఫున ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు మేయర్ కూటమి అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మంత్రి కృషితో నెల్లూరుకు కొత్త రూపు

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ గారికి నెల్లూరుపై అపారమైన అభిమానమని, అమరావతిపై ఉన్న అభిమానాన్ని మించి నెల్లూరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రోడ్లు, పార్కులు, పాఠశాలలు వంటి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ నెల్లూరు నగర రూపురేఖలను మారుస్తున్నారని, నెల్లూరు రూరల్, సిటీ ప్రాంతాల్లో ఈ మార్పు ప్రజల కళ్ల ముందే కనిపిస్తోందని చెప్పారు. దోమల సమస్య ప్రజలకు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో, ఆ సమస్యను తగ్గించేందుకు క్లోజ్డ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

పట్టుదలతో అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తున్న ఎమ్మెల్యే

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు ఒక పనిని చేపడితే అది పూర్తయ్యే వరకు వదిలిపెట్టరని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ప్రశంసించారు. ఇందుకు ఉదాహరణగా నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం కలుజుపై నూతనంగా నిర్మించిన వంతెనను ప్రస్తావించారు. ఈ వంతెన నిర్మాణం కోసం ఎమ్మెల్యే గారు పట్టుదలతో కృషి చేశారని, అవసరమైన నిధులు సమకూర్చుకుని పనులు పూర్తి చేయించారని తెలిపారు. 2026 అక్టోబర్ 2న ఈ వంతెన అధికారికంగా ప్రారంభమైందని పేర్కొన్నారు. మంత్రి శ్రీ పొంగూరు నారాయణ గారి సహకారం, ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి పట్టుదలతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రజాప్రతినిధుల లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

అనుభవజ్ఞుడైన నాయకుడు రూప్ కుమార్ యాదవ్ గారు

నెల్లూరు మేయర్ కూటమి అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారు 2005లో కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారని, కార్పొరేషన్‌లో వివిధ బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఆయనకు ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు గుర్తుచేశారు. ఇటీవల ఇన్‌చార్జి మేయర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ప్రజల్లో నుంచి, మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నాయకుడిగా ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమయంలో ఫోన్ చేసినా స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి మేయర్‌గా గెలిపించాలని కోరారు. చిల్ట్రెన్స్ పార్కును మరింత అభివృద్ధి చేయాలన్నా ఆయనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

24వ డివిజన్ కూటమి అభ్యర్థి శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారిని సైకిల్ గుర్తుపై, 21వ డివిజన్ కూటమి అభ్యర్థి శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారిని జనసేన గ్లాస్ గుర్తుపై గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన అభ్యర్థులంతా సమన్వయంతో ఒక బృందంగా పనిచేస్తూ నెల్లూరు అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు.

పార్కులో నిత్యం తిరిగే ప్రజలకు, పరిసర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు ఏవైనా సమస్యలు ఎదురైతే తమ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లవచ్చని, అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. నెల్లూరు నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలంటే మేయర్ అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులు శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారు, శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారిని గెలిపించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.

చేగుంటలో కాలుష్యంపై ఎమ్మెల్యే సీరియస్

ఇష్టనుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు

గ్రామీణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. చేగుంట మండల కేంద్రంలోని జీవిక ఇండస్ట్రీ నుంచి వెలువడుతున్న కాలుష్యంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

గతంలో చిన్న స్థాయిలో ఉన్న జేకే ఇండస్ట్రీ ప్రస్తుతం సుమారు 10 నుంచి 15 ఎకరాల విస్తీర్ణానికి విస్తరించిందని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న నల్లటి పొగ, దుమ్ముతో చుట్టుపక్కల ఏడు నుంచి ఎనిమిది గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వెలువడే పొగ, దుమ్ము ఇళ్లలోకి చేరుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ప్రాణంతకంగా మారిన విశావాయువు

పరిశ్రమ కాలుష్యం కారణంగా చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందనే భయాలు ప్రజల్లో ఉన్నాయని కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గాలి నాణ్యత దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందన్న ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయని తెలిపారు. పరిశ్రమకు భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు సైతం తలెత్తుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఇలాంటి సమస్యలతో ఇబ్బందులు పడటం ఆందోళనకరమన్నారు.



గ్రామీణ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు

చేగుంట పరిసర ప్రాంతాలు గ్రామీణ ప్రాంతాలని, హైదరాబాద్ పరిసరాల్లోని పారిశ్రామిక ప్రాంతాల మాదిరిగా తీసి చూడకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం గ్రామాల్లో నివసించే ప్రజలు, చిన్నారులు, పాఠశాలలపై ప్రభావం చూపకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జీవిక ఇండస్ట్రీ విస్తరణకు అవసరమైన అనుమతులు పొందిందా? కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తోందా? పర్యావరణ అనుమతులు ఉన్నాయా? ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారా? అనే అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమల శాఖ అధికారులు వెంటనే స్పందించి వీజిక ఇండస్ట్రీ పరిసర గ్రామాల్లో పర్యటించాలని ఎమ్మెల్యే కోరారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ, దుమ్ము క్షేత్రాన్ని పరిశీలించడంతో పాటు గాలి నాణ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరిశీలనలో నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సమస్యకు పరిష్కారం చూపాలని కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

కాలుష్యం ప్రాణంతకం కాకముందే చర్యలు తీసుకోవాలి

అక్కడి గాలి కాలుష్యం్రావీ2.5 70% ఉన్నట్లయితే అక్కడి ప్రజలు సురక్షితం కానీ ప్రస్తుతం అక్కడి కాలుష్యం్రాన2.5 500 నుండి 700 వందల మధ్యలో ఉన్నందున ప్రాణంతకంగా మారకముందే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి జీవిక పరిశ్రమపై తగిన చర్యలు తీసుకోవాలని మీూా కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు



ముదిరాజులను 'బీసీ-ఏ'లోకి మార్చాలి

కావలి ప్రభు ముదిరాజ్ డిమాండ్



రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీకి విద్యా, ఉద్యోగ అవకాశాల్లో తగిన ప్రాధాన్యత లభించాలంటే వారిని 'బీసీ-డి' గ్రూప్ నుండి 'బీసీ-ఏ'లోకి మార్చాల్సిందేనని కావలి ప్రభు ముదిరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ముదిరాజ్ సమాజంలోని పేద ప్రజలు విద్యా, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి పాలనలోనే ముది రాజులను బీసీ-డి నుంచి బీసీ-ఏలోకి మార్చే ప్రక్రియ ప్రారంభమైందని గుర్తుచేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ మార్పును అమలు చేయాలని కోరారు. రాబోయే కేబినెట్ సమావేశంలోనే దీనిపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభు ముదిరాజ్ కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ముదిరాజులకు మాత్రమే తీవ్ర అన్యాయం జరుగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ముదిరాజులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఒకవేళ ఈ ప్రక్రియను అడ్డుకోవడానికి ఎవరైనా కుట్రలు చేస్తే వారి యత్నాలను తిప్పికొడుతూ ఎంతటి నిరాహార దీక్షకైనా సిద్ధంగా ఉన్నానని ఆయన హెచ్చరించారు. ముదిరాజులందరూ ఐక్యంగా పోరాడి తమ హక్కు అయిన రిజర్వేషన్ సౌకర్యాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

వృద్ధుడిపై ట్రాఫిక్ పోలీసుల దురుసు ప్రవర్తన

74 ఏళ్ల వృద్ధుడిని అసభ్య పదజాలంతో దూషించారంటూ ఆరోపణలు

వాహనం తాళం చెవి, సెల్‌ఫోన్ లాక్కున్నారని కుటుంబ సభ్యుడి ఆవేదన

మెట్టుగూడ చౌరస్తాలో ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని విజ్ఞప్తి



ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మెట్టుగూడ చౌరస్తాలో 74 ఏళ్ల వృద్ధుడితో చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఆర్ ఏఎస్ఐ ఎం. మహేందర్ అసభ్య పదజాలంతో మాట్లాడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ యువకుడు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో పోలీసుల ప్రవర్తనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వృద్ధుడితో అలా మాట్లాడటం సమంజసమేనా.?

యువకుడు వెల్లడించిన సమాచారం ప్రకారం, మెట్టుగూడ చౌరస్తాలో తన 74 ఏళ్ల తండ్రితో విధుల్లో ఉన్న ఏఆర్ ఏఎస్ఐ ఎం. మహేందర్ మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని ఆరోపించాడు. పోలీసు అధికారి విధుల్లో ఉన్నప్పటికీ ప్రజలతో గౌరవంగా మాట్లాడటం కనీస బాధ్యత అని, ముఖ్యంగా వృద్ధుల పట్ల సంయమనం, మర్యాద పాటించాలని పేర్కొన్నాడు. తన తండ్రిని అసభ్య పదజాలంతో దూషించారని, వాహనం తాళం చెవి, సెల్‌ఫోన్‌ను లాక్కున్నారని ఆరోపిస్తూ ఉన్నతాధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరాడు.

అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వీడియో, పోలీసుల వివరణ, ఇతర ఆధారాలు స్వతంత్రంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఆరోపణల్లోని వాస్తవాలను విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉంది.

రాత్రివేళ ఆటోల్లో టిఫిన్ సెంటర్లు.. వసూళ్ల ఆరోపణలపై విచారణ ఏదీ.?

మరోవైపు, మెట్టుగూడ చౌరస్తా పరిసరాల్లో రాత్రి సమయాల్లో ఆటోల్లో టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఒక్కో ఆటో నుంచి సుమారు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సహకారం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

పోలీసుల విధుల్లో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం కూడా అంతే ముఖ్యం. ట్రాఫిక్ నియంత్రణ పేరుతో ఎవరినీ అవమానించకూడదు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. కానీ ఆ చర్యలు నిబంధనలకు అనుగుణంగా, గౌరవప్రదంగా ఉండాలి.

మెట్టుగూడ ఘటనపై నగర ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు వీడియోను పరిశీలించి, వృద్ధుడి వాంగ్మూలాన్ని తీసుకుని, సంబంధిత పోలీసు అధికారి వివరణతో సహా అన్ని అంశాలను విచారించాలని స్థానికులు కోరుతున్నారు. ఆటోల్లో టిఫిన్ సెంటర్ల నిర్వహణ, అనుమతులు, అక్రమ వసూళ్ల ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలకు సేవ చేయాల్సిన వ్యవస్థపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయడం కాకుండా పారదర్శకంగా విచారించి నిజానిజాలను వెల్లడించడమే ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మన రిజర్వేషన్లపై సమాలోచన" కార్యక్రమం విజయవంతం





యాదవుల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలి

యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ పిలుపునిచ్చారు.

హుజూర్‌నగర్‌లో యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "రేపటి భవిష్యత్ తరాల కోసం... మన రిజర్వేషన్లపై -- సమాలోచన" ముఖాముఖి సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వక్తలు, సంఘం ప్రతినిధులు పాల్గొని రిజర్వేషన్ల ప్రాధాన్యత, యాదవ సామాజిక వర్గానికి సంబంధించిన హక్కులు, విద్యా--ఉద్యోగ అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రిజర్వేషన్లు కేవలం ప్రస్తుత తరానికి మాత్రమే సంబంధించిన అంశం కాదని, రాబోయే భవిష్యత్ తరాల విద్యా, ఉద్యోగ, సామాజిక అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. రిజర్వేషన్లకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు, చట్టపరమైన అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

యాదవ సామాజిక వర్గం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని, యువతకు విద్యా అవకాశాలు పెంపొందించడంతో పాటు రాజకీయ చైతన్యం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. మన హక్కుల గురించి తెలుసుకోవడం, వాటి సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశం లో హుజూర్నగర్ పట్టణ యాదవ సంఘం నాయకులు జక్కుల మల్లయ్య యాదవ్ గారు, యాదవ రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షులు గొల్ల మల్లికార్జున్ యాదవ్ గారు, మహిళా అధ్యక్షురాలు వర్రె కవిత యాదవ్ గారు, హుజూర్నగర్ నియోజకవర్గం యాదవ ఉద్యోగ సంఘం అధ్యక్షులు జక్కుల వెంకటేశ్వర్లు యాదవ్ గారు, మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ యాదవ్ గారు, ్రూజూ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ గారు, ్రూహా రాష్ట్ర కోశాధికారి గంధం లింగయ్య యాదవ్ గారు, గుడిమల్కాపురం సర్పంచ్ పుల్లేడి శ్రీనివాసరావు యాదవ్ గారు, జక్కుల శ్రీరామ్ యాదవ్ గారు టీచర్, చిర్రా శ్రీనివాస్ యాదవ్ గారు, మద్దుల నాగరాజు యాదవ్ గారు, ముక్కెర మట్టయ్య యాదవ్ గారు, జక్కుల కొండలు యాదవ్ గారు, జక్కుల నాగరాజు యాదవ్ గారు, జక్కుల లక్ష్మణ్ లెక్చరర్ గారు, పండగ కొరివి వీరయ్య యాదవ్ గారు, ఆవు దొడ్డి మహేష్ యాదవ్ గారు, చెవుల లింగయ్య యాదవ్ గారు, గోల కృష్ణయ్య యాదవ్ గారు, ఎల్లావుల శివశంకర్ యాదవ్ గారు, కుంటి గొల్ల నవీన్ యాదవ్ గారు,నాయకులకు, యువతకు, కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

"మన హక్కులపై మనకు అవగాహన ఉండాలి... మన భవిష్యత్ తరాల కోసం మనమంతా ఐక్యంగా కృషి చేయాలి."

యాదవ రాజ్యాధికార సాధన సమితి

అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దామెర వాసి గొర్రె థామస్

•అంబేద్కర్ ఆశయాల సాధనకు మరింత కృషి చేస్తా -- థామస్





తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గొర్రె థామస్ ఎన్నికయ్యారు.ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో థామస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.గతంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గొర్రె థామస్ సంఘం అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల ప్రచారానికి విశేష కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. ఈ నియామకంపై ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలకు చెందిన అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గొర్రె థామస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్‌కు, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గతంలో జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో తనకు సహకరించిన సంఘ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా అందరి సహకారంతో ఐక్యంగా ముందుకు సాగుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పారంద స్వామి, అధికార ప్రతినిధి ఇసంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షుడు జన్ను నర్సయ్య, ముఖ్య సలహాదారు ఇసంపెల్లి నీలయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు వివేకానంద, జంగిలి భాస్కర్, వల్లందాస్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి మండలంలో బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం

•మండలంలో బూత్ కమిటీల ఏర్పాటు:బీజేపీ నాయకులు





భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ, గోపాలపూర్ గ్రామాల్లో బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షత వహించారు.కోతులనడుమ గ్రామంలో 285, 286 బూత్‌లకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కనిపర్తి శామ్ సుందర్, ఎర్రోళ్ల అఖిల్, మాట్ల వినయ్, రావుల శ్రీధర్, మాట్ల విశాల్, రావుల శ్రీకాంత్, పల్లపు శ్రీను, గట్టు శ్రీనివాస్ బీజేపీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.గోపాలపూర్ గ్రామంలో 305వ బూత్ అధ్యక్షుడిగా కుమ్మరి సతీష్, 306వ బూత్ అధ్యక్షుడిగా చిత్రాల భాస్కర్, 307వ బూత్ అధ్యక్షుడిగా ఉప్పుల శివప్రకాష్ ఎన్నికయ్యారు.అదేవిధంగా చేరికల కమిటీ సభ్యుడిగా చిదురల వెంకటేష్‌ను నియమించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, బూత్ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిత్రాల వెంకటేష్, సీనియర్ నాయకుడు కంచర్ల శంకరయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజు, మడిపల్లి కొమురయ్య, మాట్ల జయేందర్, చిరంజీవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్క్రూట్నీ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో దాసిరాజు

•చెక్కుచెదరని 111 ఎంపీటీసీ నామినేషన్లు

•అధికారులను మెచ్చుకుంటున్న నామినేషన్ల నేతలు



మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్క్రూటీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎంపీటీసీ నామినేషన్ల స్క్రూట్ని కార్యక్రమాన్ని నర్సాపురం ఆర్డీవో కే దాసిరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్తూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు చేపట్టిన నామినేషన్ల ప్రక్రియ స్క్రూట్నీ కార్యక్రమంలో ఎటువంటి లోటు పాటులు అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. మండలంలో 21 ఎంపీటీసీలు వారిగా అభ్యర్థులను సమావేశపు హాలు లోనికి వరుసగా పిలిచి వారి సమక్షంలో అభ్యర్థుల సమక్షంలో స్క్రూట్ని కార్యక్రమం నిర్వహించగా మొగల్తూరు మండలంలో 21 ఎంపీటీసీల లోను మొత్తం 111 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వానిలో నూటికి నూరు శాతం నామినేషన్లు స్క్రూటీనీలో నిలబడ్డాయని మొగల్తూరు మండల ఎన్నికల అధికారి, మొగల్తూరు మండల ప్రత్యేక అధికారి జి స్వాతి అన్నారు. శనివారం సాయంత్రం ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సమాచారం అందించారు. తెలుగుదేశం 25, జనసేన 34, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 45, బిజెపి 2, స్వతంత్ర అభ్యర్థులు 5 మొత్తము 111 మంది అభ్యర్థులు ఉన్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల ఎన్నికల రిటర్నింగ్ అసిస్టెంట్ అధికారి సిహెచ్ త్రిశూలపాణి, అబ్దుల్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డు లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమం



మాచర్ల పట్టణ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బండ్ల అనురాధ బ్రహ్మయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, కొమెర చందు,. బృంగా బాబూ రావు , కామినేని వీరాంజినేయులు, బొట్లగుంట ఆంజినేయులు, వీరపునేని మనోజ్ కుమార్, వెలనాటి నరసింహారావు మరియు టిడిపి మహిళా కార్యకర్తలు పాల్గొని చైర్మన్ అభ్యర్థి సుష్మా కేశవ రెడ్డి కి, బండ్ల అనురాధ కి తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకి వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా 19వ వార్డు ప్రజల్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'ఆపరేషన్ ట్రైడెంట్'తో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాకు భారీ దెబ్బ

38 ప్రాంతాల్లో ఏకకాల దాడులు.. 18 మంది అరెస్ట్

రూ.100 కోట్ల హవాలా లావాదేవీలు వెలుగులోకి.. 1,424 బ్యాంకు ఖాతాల స్తంభన

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ ట్రైడెంట్'లో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టురట్టయింది. అక్టోబర్ 23న అసోం, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లోని 38 ప్రాంతాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆయా రాష్ట్రాల పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ చర్యల్లో 18 మందిని అరెస్టు చేశారు.దర్యాప్తులో రూ.100 కోట్ల విలువైన హవాలా లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. ముఠాతో సంబంధమున్న 1,424 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంతోపాటు రూ.17.82 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు. దాడుల్లో 500 డిటోనేటర్లు, రూ.12 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ సరిహద్దుల మీదుగా 'డెత్ ట్రయాంగిల్ కారిడార్' ద్వారా ఈ నెట్‌వర్క్ మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. మూడు రాష్ట్రాల్లో సమన్వయంతో చేపట్టిన ఈ ఆపరేషన్ అంతర్జాతీయ మాదకద్రవ్యాల రవాణా వ్యవస్థకు గట్టి దెబ్బగా నిలిచింది.

2029 డిసెంబర్ 31 నాటికి మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌లను నిర్మూలించాలన్న లక్ష్యానికి ఈ చర్య బలాన్ని చేకూర్చిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. చివరి డ్రగ్స్ ముఠాను అంతం చేసే వరకు చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఆపరేషన్‌లో పాల్గొన్న కేంద్ర సంస్థలు, మూడు రాష్ట్రాల పోలీసులతో కూడిన మాదకద్రవ్యాల నిరోధక బృందాన్ని అభినందించింది.

అక్టోబర్ 30న జనసేన తెలంగాణ 'అలయ్ బలయ్'

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో అక్టోబర్ 30, శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 'జనసేన తెలంగాణ అలయ్ బలయ్' ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ స్ఫూర్తితో, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల స్థాయి నాయకులు పాల్గొననున్నారు. నాయకత్వం నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ఆత్మీయ అనుబంధం, పరస్పర విశ్వాసం, సంస్థాగత సమన్వయాన్ని బలోపేతం చేయడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశం. తెలంగాణ ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, విద్య, ఉపాధి, ప్రజారోగ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఉమ్మడి అవగాహన పెంపొందిస్తూ, ప్రజాసేవలో సమిష్టిగా ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం వేదిక కానుంది.

కార్మికుల సంక్షేమమే కాకా వెంకటస్వామి లక్ష్యం: మంత్రి వివేక్ వెంకటస్వామి





కార్మికుల సంక్షేమం కోసం ఎలాంటి ఒత్తిళ్లనైనా ఎదుర్కొన్న నాయకుడు కాకా వెంకటస్వామి అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికులకు పెన్షన్ పథకం అమలు చేస్తే పరిశ్రమలు మూతపడతాయని పారిశ్రామికవేత్తలు ఒత్తిడి తెచ్చినప్పటికీ, తన తండ్రి కార్మికుల ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని గుర్తుచేశారు. ఈ విషయాన్ని తండ్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు, కార్మికుల సంక్షేమం విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేస్తూ తనను అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పారని వివరించారు. పరిశ్రమల ఒత్తిళ్ల కంటే కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే కాకా వెంకటస్వామికి ముఖ్యమని పేర్కొన్నారు. పెద్దపల్లి లో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను కూడా తండ్రి చూపిన మార్గంలోనే నడుస్తున్నానని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాకా వెంకటస్వామిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ హమాలి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడకుండా, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని స్పష్టం చేశారు.

అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు...



అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ ఎక్సైజ్ సీఐ పి.వెంకటరమణ హెచ్చరించారు. గుడివాడలో ఐస్‌క్రీమ్ బండ్లు, గూడు ఆటోలు, గూడు లారీలు, టార్పాలిన్ కట్టిన వాహనాలతో పాల వ్యానులతో సహా అన్ని వాహనాలను ఆయన తన సిబ్బందితో తనిఖీ చేశారు. స్థానిక ఎన్నికల్లో అక్రమ మద్యం తరలించేవారు ఎంతటివారిపై అయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 26, 2026



రామ్‌చరణ్ - సుకుమార్ సినిమా... పూజకు వేళాయెనే!

'పెద్ది' తరువాత తన తదుపరి చిత్రం కోసం సిద్ధమవుతున్నారు రామ్‌చరణ్ . 'రంగస్థలం' ఘనవిజయం తరువాత రామ్‌చరణ్ - సుకుమార్ కాంబోలో మరో సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాపై మరో అప్డేట్ ఇచ్చారు నిర్మాత రవిశంకర్. 'ఆర్‌సీ 17' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న చిత్రాన్ని నవంబరు 1న పూజా కార్యక్రమాలతో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సినిమాలో కథానాయిక పాత్ర కోసం పలువురి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.



జోడీ కుదిరిందా!

కథానాయకుడు సాయిదుర్గా తేజ్ ఇటీవలే కొత్త చిత్రాన్ని ప్రకటించారు. తేజ కాకుమాను దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని అనిల్ సుంకర నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది అటవీ నేపథ్యంతో ముడిపడిన యాక్షన్ డ్రామాగా రూపొందనుందని సమాచారం. విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధాన్యమున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఇందులో సాయితేజ్‌కి జోడీగా 'కాంతార' ఫేమ్ సప్తమి గౌడని ఎంచుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా ఈ నెలాఖరు నుంచే చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఇక మరోవైపు సాయితేజ్ నటించిన 'సంబరాల ఏటి గట్టు' నిర్మాణానంతర పనుల్లో ఉండగా.. ఇది వచ్చే సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



అజిత్‌తో కయాదు?

ప్రముఖ కథానాయకుడు అజిత్ కుమార్‌కి జోడీగా కయాదు లోహర్ కనిపించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి సినీవర్గాలు. అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటూ వరుస సినిమాలతో జోరు మీదున్నారు కయాదు. ఇప్పుడామె ఖాతాలో మరో కొత్త చిత్రం చేరినట్లు తెలుస్తోంది. అజిత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'డేర్ డెవిల్'. అధిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తున్నారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' విజయం తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న చిత్రమిది. ఇందులో కథానాయికగా శ్రీలీల నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. కొన్ని కారణాలతో ఇప్పుడామె స్థానంలో కయాదుని నాయికగా తీసుకుందట చిత్రబృందం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారని కయాదు సన్నిహిత వర్గాలు తెలిపాయి.



ఆకాశంలో మరో తార బిజిలీ

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం... 'ఆకాశంలో ఒక తార'. సాత్విక వీరవల్లి కథానాయిక. శ్రుతిహాసన్ కీలక పాత్రని పోషిస్తున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాతో కలిసి లైట్ బాక్స్ మీడియా పతాకంపై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్రంలోని మరో ముఖ్య పాత్రని పరిచయం చేస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం.బిజిలీ అనే ఆ పాత్రలో రుహానీ శర్మ నటిస్తున్నారు. అనుకోని సమయంలో కథలోకి ప్రవేశించి, అప్పటివరకూ సాగుతున్న ప్రయాణానికి ఓ కొత్త వెలుగుని తీసుకొచ్చే సహజమైన పాత్ర ఇదని, ప్రేక్షకులకు అందమైన అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఓ పల్లెటూరి అమ్మాయి తన కలల్ని నిజం చేసుకునే ప్రయాణం, ఆమెకు అండగా నిలిచిన వ్యక్తుల కథతో ఈ చిత్రం రూపొందుతోంది. నవంబరు 20న తెలుగుతోపాటు తమిళ, హిందీ, మలయాళ భాషల్లో విడుదలకానుంది.

విజయ్ ఆంటోని 'నాన్న కుట్టి' నుంచి 'నాన్నలా లోకములో' అంటూ సాగే ఎమోషనల్ సాంగ్

జన తెలంగాణ సినిమా



కంటెంట్ బేస్డ్ చిత్రాలతో విజయ్ ఆంటోని ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ ఉంటారు. ఆయన ప్రస్తుతం 'నాన్న కుట్టి' అంటూ మరోసారి ఆడియెన్స్‌ని మెప్పించేందుకు రెడీ అయ్యారు.జయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ము. మారన్ దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది. ఈ సినిమాకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీని నవంబర్ 20న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, సాంగ్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో బజ్‌ను పెంచేశాయి.'నాన్నలా లోకములో' అంటూ సాగే ఈ ఎమోషనల్ సాంగ్ అందరినీ కదిలించేలా ఉంది. విజయ్ ఆంటోని బాణీ.. భాష్య శ్రీ సాహిత్యం.. మౌష్మీ నేహా గాత్రం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. నాన్న గొప్పదనం చాటి చెప్పేలా సాగే ఈ పాట తెరపై కంటతడి పెట్టించేలా ఉండబోతోందని అర్థం అవుతోంది. ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.

రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తించారు. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, భావోద్వేగ కథనం, హృద్యమైన సంగీతం, ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో 'నాన్న కుట్టి' చిత్రం రానుంది. నవంబర్ 20న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

తారాగణం : విజయ్ ఆంటోని, ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు

సాంకేతిక సిబ్బంది:

రచయిత ఉ దర్శకుడు: ము. మారన్
నిర్మాత: మీరా విజయ్ ఆంటోని
సహ నిర్మాత: సర్వంత్ రామ్ క్రియేషన్స్ (రామాంజనేయులు జవ్వాజి)
సంగీతం: విజయ్ ఆంటోని
లిరిక్స్ : భాష్యశ్రీ
సినిమాటోగ్రఫీ: రాజీవ్ రాజేంద్రన్
ఎడిటర్: విజయ్ ఆంటోని
ప్రొడక్షన్ డిజైనర్: ఎ రాజా
కాస్ట్యూమ్స్: జి అనూష మీనాక్షి
ూ=ూ: సాయి సతీష్
93

'రామాయణ' అడ్వాన్స్ బుకింగ్స్ అదరహో.. ఐమ్యాక్స్ టికెట్ ఎంతంటే!



రామాయణం ఆధారంగా సుమారు రూ.4 వేల కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' . రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్ లాంటి ప్రముఖ తారాగణం నటించడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అమితాసక్తి నెలకొంది. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్న సంగతి తెలిసిందే. తొలి భాగం నవంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ వరల్డ్ స్థాయిలో, వేల స్క్రీన్లలో 'రామాయణ: ది రైజ్ ఆఫ్ లెజెండ్'ను విడుదల చేయడానికి నిర్మాత నమిత్ మల్హోత్రా సన్నాహాలు చేస్తున్నారు. నితీశ్ తివారీ తెరకెక్కించిన ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్‌లకు అనూహ్య స్పందన వస్తోంది. ఇప్పటికే 137 నగరాలు, పట్టణాల్లో 4,339 షోలకుగానూ 1.81 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోయానని, వీటిద్వారా రూ.10 కోట్లకు పైగా వసూళ్లు వచ్చాయని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.

ఐమ్యాక్స్‌లో హవా

భారీ విజువల్ హంగులతో తెరకెక్కిన 'రామాయణ'ను ఐమ్యాక్స్ థియేటర్లలో చూడటానికి ప్రేక్షకులు ఆస్తకి చూపుతున్నారు. అందుకే ఆ థియేటర్లలో టికెట్లకు ఎక్కువ డిమాండ్ ఉంది. ముంబయిలోని కొన్ని ఐమ్యాక్స్‌ల్లో రిక్లెయినర్ సీటు రూ.3,170 పలుకుతోంది. పీవీఆర్ ఐకాన్: ఫీనిక్స్ పల్లాడియంలో ఉదయం 7 గంటల షోకు రిక్లెయినర్ సీటు ధర రూ.1,850గా ఉంది. ఇప్పటికే ఈ షో హౌస్‌ఫుల్ కావడం గమనార్హం. దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలోని ఐమ్యాక్స్ త్రీడీ వెర్షన్లకు వీటి ధర రూ.1,550-2,400 మధ్య ఉంది.

ఔత్సాహిక నటీనటులకు ఆహ్వానం పలుకుతున్న డైనమిక్ హీరో శ్రీరామ్ "రామభద్రుడు" సినిమా టీమ్

కాస్టింగ్ కాల్ ప్రకటించిన "రామభద్రుడు" సినిమా టీమ్



జన తెలంగాణ సినిమా

"యంగ్ అండ్ డైనమిక్", "మా రాముడు అందరివాడు" వంటి పలు హిట్ చిత్రాల్లో హీరోగా నటించిన డైనమిక్ హీరో శ్రీరామ్ నటిస్తున్న కొత్త సినిమా "రామభద్రుడు". ఇటీవలే ఈ సినిమా గ్రాండ్ గా షూటింగ్ ప్రారంభోత్సవం జరుపుకుంది. "రామభద్రుడు" టైటిల్ తోనే ఈ సినిమా అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. శ్రీరామ్ హీరోగా నటిస్తున్న ఈ 14వ సినిమా నుంచి ప్రతిభ గల కొత్త నటీనటులకు ఆహ్వానం పలుకుతూ కాస్టింగ్ కాల్ అనౌన్స్ చేశారు. 20 నుంచి 60 ఏళ్ల వయస్కులైన 20 మంది మేల్ నటులు, 15 నుంచి 45 ఏళ్ల వయసుల గల 15 మంది నటిలు, 5 నుంచి 10 ఏళ్ల వయసున్న పిల్లలు 5 గురు ఈ సినిమాలో మంచి పాత్రలకు తీసుకుంటామని "రామభద్రుడు" సినిమా టీమ్ తెలిపారు. ఆసక్తి గల నటీనటులు మీ పోర్ట్ ఫోలియా, వీడియోస్ ను 9347209006, 9849680717 నెంబర్స్ కు వాట్సాప్ చేయవచ్చు లేదా ంతీఅఝీఎబశ్రీబజూ1991ఏస్త్రఝఅశ్రీ.ఎశీఎ మెయిల్ చేయవచ్చు. వచ్చే నెల 13,14,15 తేదీల్లో హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నెం.3లో గల గోల్డెన్ గ్లోరీ గెస్ట్ హౌస్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆడిషన్స్ జరుగుతాయి.

"రామభద్రుడు" చిత్రానికి మహేష్ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను దుర్గా వరప్రసాద్ నిర్మిస్తుండగా సుందర్ రాజ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తనికెళ్ల భరణి, అజయ్ ఘోష్, గోల్డ్ రెడ్డి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

నటీనటులు - తనికెళ్ల భరణి, నాగ మహేష్, సమ్మెట గాంధీ, చిత్రం శీను, చిట్టిబాబు, సుమన్ శెట్టి, జబర్దస్త్ అప్పారావు, గడ్డం నవీన్, క్రాంతి, తదితరులు టెక్నీషియన్స్‌ప్రొడక్షన్ మేనేజర్ - రాహుల్ యాదవకో డైరెక్టర్స్ - రవీందర్ రెడ్డిఅసిస్టెంట్ డైరెక్టర్ - మనోహర్మ్యూజిక్ - బొల్లా వెంకటేష్‌కో ప్రొడ్యూసర్ - సుందర్ రాజ్‌ప్రొడ్యూసర్ - దుర్గా వరప్రసాద్ డైరెక్టర్ -మహేష్ భాగ్యరాజ్

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775